స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## విద్యార్థులే నిజమైన దేశభక్తులు
- ఉద్యమించిన విద్యార్థులకు హ్యాట్సాఫ్ • రాహుల్, ప్రియాంక హర్షం

2

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 67 | ఆదివారం, 26 జూలై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 67 | SUNDAY, JULY 26, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## ఇది ప్రజాస్వామ్య విజయం
- ధర్మేంద్ర రాజీనామాపై వాంగ్‌చుక్



**న్యూఢిల్లీ, జులై 25:** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ హర్షం వ్యక్తం చేశారు. ఇది పట్టుదలతో యువత సాధించిన విజయని పేర్కొన్నారు. జెన్‌'జీ, సీజేపీ ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో శనివారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ఇది ప్రజాస్వామ్యం సాధించిన విజయం. ఇది శాంతి, ఓర్పు, నిరంతర పట్టుదలల విజయం. దేశంలోని సీజేపీ, జెన్ జీ యువతకు అభినందనలు. భయాన్ని వీడి దేశం నలుమలల నుంచి పోరాటానికి కదలివచ్చిన పౌరులందరికీ ధన్యవాదాలు. ఇప్పటివరకు బాధ్యతాయుతమైన సమాధానం కోరాం. ఇకపై సంస్కరణల వైపు సాగుదాం' అని రాసుకొచ్చారు.

## ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అప్పగింత
- ధర్మేంద్రప్రధాన్ రాజీనామా ఆమోదం



**న్యూఢిల్లీ, జులై25:** ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం విద్యాశాఖ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వం మరో మంత్రి ప్రహ్లాద్ జోషికి అప్పగించింది. ప్రస్తుతం కన్స్యూమర్ ఎఫైర్స్ శాఖ మంత్రిగా ఉన్న ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రధాని సలహా మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖను కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇక ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను కూడా రాష్ట్రపతి ఆమోదించారు. కర్ణాటకలోని ధార్వాడ్ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రహ్లాద్ జోషి.. ఆహార, ప్రజాసరఫరా వ్యవహారాలు, పునరుత్పాదక ఇంధన శాఖ వ్యవహారాలను కూడా పర్యవేక్షిస్తున్నారు. భారత్ చొరవతో ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్‌కు ప్రెసిడెంట్‌గా ఉన్నారు.



# ఆందోళన విరమణ
- విద్యార్థుల అన్ని డిమాండ్లకు కేంద్రం ఓకే • విద్యార్థులపై క్రమంగా కేసులు ఎత్తివేస్తామని ప్రభుత్వం హామీ • ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటాం • హామీ చర్చలు సఫలంతో ఆందోళన విరమించాలని సీజేపీ నిర్ణయం

**న్యూఢిల్లీ, జులై 25:** నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై శనివారం కేంద్రం, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) మధ్య జరిగిన చర్చలు ఎట్టకేలకు సఫలమయ్యాయి. సీజేపీ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. విద్యార్థులపై పెట్టిన కేసులను క్రమంగా ఎత్తివేస్తామని కేంద్ర మంత్రి జేపీ నడ్డా ప్రకటించారు. ఢిల్లీ, మిగతా రాష్ట్రాల్లో నమోదైన కేసులు ఎత్తివేస్తామని, భవిష్యత్తులోనూ ఎవరినీ కేసులతో వేధించబోమని స్పష్టం చేశారు. అలాగే, బాధిత కుటుంబాలకు పరిహారంపై చర్చించామని, ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో పరీక్షల నిర్వహణ విషయంలో సీజేపీతో చర్చిస్తామని వెల్లడించారు. ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషనల్ క్లబ్‌లో కేంద్రం, సీజేపీ మధ్య జరిగిన మూడో విడత చర్చల్లో కేంద్రమంత్రులు జేపీ నడ్డా, జితేంద్రసింగ్, సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా పాల్గొన్నారు. సుదీర్ఘ చర్చల అనంతరం సమావేశ వివరాలను సంయుక్తంగా మీడియాకు వెల్లడించారు. నాలుగు పాయింట్ల ప్రధాన సారాంశం ఏమిటంటే నిరసనకారులపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదు. మిగతా 2లో..

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా
## సిజెపి ఉద్యమంతో దిగొచ్చిన కేంద్రం



### నైతిక బాధ్యత వహిస్తూ పదవి నుంచి తప్పుకున్న కేంద్ర విద్యాశాఖ మంత్రి విద్యార్థుల భవిష్యత్తు కోసమే నిర్ణయం తీసుకున్నానని ప్రధాన్ వెల్లడి

**న్యూఢిల్లీ, జులై 25:** నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నీట్ యూజీ పరీక్షలో చోటుచేసుకున్న అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి పంపినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. నీట్ లీకేజీపై విద్యార్థుల ఆందోళనలు, ప్రతిపక్షాల విమర్శలు కొనసాగుతున్న సమయంలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా రాజకీయంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర మంత్రులతో జరిగిన చర్చల్లో కాక్రోచ్ జనతాపార్టీ ప్రతినిధులు విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ప్రధాన డిమాండ్‌గా పెట్టినట్లు సమాచారం. ఆ డిమాండ్ల నేపథ్యంలోనే ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. రాజీనామా అనంతరం ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ, తనకు వ్యక్తిగత ప్రతిష్ఠ కంటే విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యమని స్పష్టం చేశారు. మిగతా 2లో..

> గత పది రోజులుగా చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయని పేర్కొన్నారు. దేశ యువత గందరగోళ పరిస్థితుల్లో చిక్కుకోకుండా చూడాలన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ చదువుపైనే దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. నీట్ వివాదాన్ని కొన్ని శక్తులు తమ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే అవకాశం ఇవ్వకూడదని పేర్కొన్నారు. దేశ ఐక్యత, యువత భవిష్యత్తు కాపాడటం అందరి బాధ్యత అని తన రాజీనామా లేఖలో వివరించారు.
>
> – ధర్మేంద్ర ప్రధాన్



## చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి
- జెన్ జీ పోరాటానికి ప్రధాని తలవంచారు • నీట్ పేపర్ లీక్, విద్యార్థులపై లాఠీచార్జికి నిరసనగా పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ నేతృత్వంలో కాంగ్రెస్ ర్యాలీ • ఓటుహక్కును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు గ్గించింది రాజీవ్‌గాంధీ • దేశంలోనూ చట్టసభలకు పోటీ చేసే వయసు తగ్గించాలి • 21 ఏళ్లకే ఎమ్మెల్యేగా పోటీ చేసేలా అసెంబ్లీలోనూ తీర్మానం చేస్తాం • ఆ అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతాంఆగస్టు మొదటి వారం సమావేశంలోనే అసెంబ్లీలో తీర్మానం చేస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

2 లో..

## ఇది ముమ్మాటికీ విద్యార్థుల విజయం: అభిజిత్ దీప్కే



**న్యూఢిల్లీ, జులై25:** నీట్ పేపర్ లీక్‌కు వ్య తిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆం దోళనల నేపథ్యంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేం ద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. దీనిపై సీజేపీ హర్షం వ్యక్తం చేసింది. 'ఇది వి ద్యార్థుల విజయం' అంటూ ఎక్స్‌లో పోస్ట్ చే సింది. ప్రధాన్ రాజీనామాతో ఢిల్లీలోని జం తర్ మంతర్ వద్ద విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే మాట్లాడుతూ.. 'శాంతియుతంగా చేసే ఏ ఆందోళనతో అయినా లక్ష్యం తప్పకుండా నెరవేరుతుంది. దీన్ని గాంధీజీ నుంచి నేర్చుకున్నా. ఈ దేశ యువత శాంతియుత నిరసనలు వృథాగా పోలేదు. విద్యార్థుల పోరాటం ఫలించింది. వారి సత్తా ఏంటో తెలిసింది. ఈ విజయం విద్యార్థులందరిది. ప్రజాస్వామ్యం అంటే ఇదే అని ఆనందం వ్యక్తం చేశారు. మాకు రాజకీయాలు అవసరం లేదు. మా డిమాండ్లలో ఒకటి నెరవేరింది. మిగతా రెండూ నెరవేరే వరకు వేచి చూస్తాం. విద్యార్థులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. విద్యార్థులపై పెట్టిన అన్ని కేసులు పూర్తిగా ఎత్తివేయాలి. విద్యావ్యవస్థను ప్రక్షాళన చేసే వరకు ఈ ఉద్యమం ఆగదు. ఈ సాయంత్రం 6.30 గంటలకు కొవ్వొత్తులతో ర్యాలీ చేద్దాం అని సీజేపీ నేతలు యువతకు పిలుపునిచ్చారు.

## పొగాకు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం తక్షణ చర్యలు
- గిట్టుబాటు ధరల సాధనే లక్ష్యం
- సోమవారం నాటికి పొగాకు కొనుగోళ్ల పునఃప్రారంభం, ధరల నిర్ణయంపై స్పష్టత
- రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ



**అమరావతి, జులై 25(వార్త వేదిక సూర్య):** పొగాకు రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు మరియు మార్కెట్ సంక్షోభంపై మాన్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో శనివారం ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. ఈ కీలక భేటీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్,రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పాల్గొని రైతుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పొగాకు రైతుల దయనీయ స్థితిగతులను వివరించారు. గతేడాది కిలో పొగాకుకు మెరుగైన గిట్టుబాటు ధర దక్కగా, ప్రస్తుత ఏడాది ఆసగటు ధర కూడా లభించకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం ... పండించిన పంటకు పెట్టిన పెట్టుబడి కూడా వెనక్కి రాకపోగా, అప్పుల ఊబిలో కూరుకుపోతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు రైతులు సుమారు 30 లక్షల కిలోల పొగాకును పండించగా, అందులో కేవలం 1,50,000 కిలోలు మాత్రమే మార్కెట్‌లో అమ్ముడయ్యాయి. అది కూడా ఎటువంటి గిట్టుబాటు మిగతా 2లో..



## రియల్ ఎస్టేట్ రంగంపై గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు
- రెండున్నర ఏళ్లలో దాదాపు 40 శాతం రియల్ వృద్ధి • త్వరలో మూసీ సుందరీకరణకు టెండర్లు • రియల్ ఎస్టేట్‌తో పాటు పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత • రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి

2 లో..



## ఎల్‌నినోతో రైతులకు అండగా నిలవండి
- డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రోత్సహించండి
- మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు మంత్రి తుమ్మల సూచన

2 లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY సంపుటి:2 | సంచిక: 67 ఆదివారం 26 జులై, 2026

# విద్యార్థులే నిజమైన దేశభక్తులు

## ఉద్యమించిన విద్యార్థులకు హ్యాట్సాఫ్ రాహుల్, ప్రియాంకల హర్షం

న్యూఢిల్లీ, జులై 25: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉద్యమించిన విద్యార్థులకు హ్యాట్సాఫ్ చెబుతూ, వారే నిజమైన దేశభక్తులని కొనియాడారు. విద్యార్థులు తమ హక్కుల కోసం, పారదర్శకమైన విద్యా వ్యవస్థ కోసం చేసిన పోరాటం దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమని రాహుల్ పేర్కొన్నారు. వారి ఐక్యత, పట్టుదల చూస్తే గర్వంగా ఉందని ఆయన అన్నారు. ఈ పరిణామం విద్యా రంగంలో సంస్కరణలకు దారి తీస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'విద్యార్థులపై ఎవరైతే దాడి చేసి, వారిని కొట్టి, వారిపై కాల్పులు జరిపారో, వారందరికీ శిక్ష పడాల్సిందే. ఈ విషయాన్ని ప్రభుత్వానికి మరోసారి గుర్తు చేస్తున్నాను' అని రాహుల్ పేర్కొన్నారు. అలాగే, దేశ విద్యార్థుల గౌరవం, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని భారత ప్రధానమంత్రి దాడులకు గురైన విద్యార్థులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆకాంక్షలను గౌరవిస్తూ ప్రభుత్వం విద్యా వ్యవస్థను మరింత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ సూచించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంపై కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశ యువత సాధించిన విజయమని ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆకాంక్షలే అంతిమమని, యువత తమ గళాన్ని వినిపించి కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పిందని అన్నారు. విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలపై విద్యార్థులు చేసిన పోరాటం ఫలించిందని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. ఇది కోట్లాది మంది విద్యార్థుల విజయమని తెలిపారు. విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమించారని, వారి పోరాటం దేశవ్యాప్తంగా చర్చకు దారితీసిందని అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మరింత బాధ్యతగా వ్యవహరించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు.

# ఎల్‌నినోతో రైతులకు అండగా నిలవండి

హైదరాబాద్, జులై 25 (వార్త వేదిక సూర్య):

ఎల్‌'నినో సమయంలో రైతులకు అండగా నిలవాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు మంత్రి తుమ్మల పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎల్‌'నినో సవాళ్లకు డ్రిప్, తుంపర సేద్యమే పరిష్కార మార్గమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ సచివాలయంలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశమయ్యారు. డ్రిప్ వ్యవస్థల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆ కంపెనీలకు మంత్రి సూచించారు. పెండింగ్‌లో ఉన్న డ్రిప్ పనులకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. బీఎంఎస్, బీఓక్యూలను పూర్తి చేసి వెంటనే అనుమతుల కోసం పంపాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన, పరిపాలనా అనుమతుల్లో జాప్యానికి తావివ్వొద్దని మంత్రి తుమ్మల సూచించారు. డ్రిప్ వ్యవసాయ పద్ధతిలో తక్కువ నీరు, విద్యుత్ ఉపయోగించి అధిక దిగుబడి సాధించవచ్చని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. పంటల వైవిధ్యీకరణకు మైక్రో ఇరిగేషన్ కీలకమని అన్నారు. ఆయిల్‌పామ్ సాగుకు డ్రిప్ సదుపాయాలను వెంటనే కల్పించాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు హుకుం జారీ చేశారు. అవగాహన కార్యక్రమాల్లో ఆయా కంపెనీలు తప్పనిసరిగా పాల్గొనాలని, పెండింగ్ బిల్లుల చెల్లింపునకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గత రెండేళ్లలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.400 కోట్లు చెల్లించిందని ఈ సందర్భంగా వెల్లడించారు. కంపెనీల పనితీరుపై జిల్లాల వారీగా నిరంతర సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. సూక్ష్మ సాగునీటి విస్తరణలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని మంత్రి తుమ్మల ఆకాంక్షించారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)



నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. శనివారం ఆయన తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్రమోడీకి పంపారు. యువత, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నిరసనలకు కేంద్ర మంత్రి దిగొచ్చారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తన రాజీనామా లేఖలో ఆయన మాట్లాడుతూ.. గత నాలు దశాబ్దాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణలోకి పనిచేస్తున్నామని తెలిపారు. దేశ యువత ఆకాంక్షలను నెరవేర్చడంతో తన నైతిక బాధ్యతగా భావించినట్లు లేఖలో పేర్కొన్నారు. 2026 మే 3న నిర్వహించిన నీట్ పరీక్షలో అవకతవకలు వెలుగులోకి రావడంతో కేంద్ర ప్రభుత్వం వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించిందని గుర్తు చేశారు. పరీక్షను రద్దు చేసి, మళ్లీ నిర్వహించడంతో పాటు వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. 20 లక్షల మందికి పైగా విద్యార్థుల కోసం తిరిగి పరీక్ష విజయవంతంగా నిర్వహించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో జూన్ 21నపరీక్ష విజయవంతంగా పూర్తయిందని అన్నారు. తాను మొదటి రోజు నుంచే బాధ్యత తీసుకున్నాని, ఎగ్జామ్ మాఫియా వల్ల ప్రతిభావంతులైన విద్యార్థులు నష్టపోకుండా కృషి చేశానని పేర్కొన్నారు. జూలై 16న ప్రకటించిన ఫలితాల్లో పేద, వెనకబడిన వర్గాలకు చెందిన అనేక మంది విద్యార్థులు విజయాన్ని సాధించడం సంతోషకరమని అన్నారు. ఇదే సమయంలో బాధ్యతయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు విద్యార్థుల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం తనను బాధించిందని చెప్పారు. గత 10 రోజులుగా జరిగిన పరిణామాలు కలిచివేశాయని, ఇది నా వ్యక్తిగత ప్రతిష్టకు సంబంధించిన విషయం కాదని స్పష్టం చేసింది. జంతర్ మంతర్‌తో పాటు దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, దేశవ్యతిరేక శక్తులు దీనిని ఉపయోగించుకోకుండా ఉండేందుకు, జాతీయ ఐక్యత కాపాడేందుకు, విద్యార్థుల భవిష్యత్తు న్యాయపరమైన చిక్కుల్లో పడకుండా ఉండేందుకు, వారు చదువులపై దృష్టి సారించేలా చేయడానే ఉద్దేశంతోనే ప్రధాన మంత్రికి రాజీనామా లేఖ సమర్పించినట్లు వెల్లడించారు. తనపై నమ్మకం ఉంచిన ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రివర్గ సహచరులకు, విద్యాశాఖ అధికారులకు థాంక్స్ చెప్పారు. దేశ సేవే తన జీవిత లక్ష్యమని, భవిష్యత్తులోనూ ఒడిశా ప్రజలు, దేశ యువత కోసం సేవ చేస్తూనే ఉంటానని పేర్కొన్నారు.

# చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి

హైదరాబాద్, జులై 25 (వార్త వేదిక సూర్య):

చట్టసభలకు పోటీ చేసే వయసును 21 ఏళ్లకు తగ్గించాలని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామని వెల్లడించారు. నీట్ పేపర్ లీక్ ఘటనతో పాటు ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన అమానుష లాఠీచార్జీని నిరసిస్తూ, విద్యార్థుల ఉద్యమానికి సంఘీభావంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, జెన్ జీ పోరాటానికి ప్రధాని మోదీ తలవంచారని వ్యాఖ్యానించారు. మోదీ తలవంచి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించారని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై తాము పోరాడతామని విద్యార్థులు సందేశం ఇచ్చారని తెలిపారు. దేశ భవిష్యత్ అంతా యువతరానిదే నని, యువత బాగుంటేనే దేశం బాగుంటుందని వెల్లడించారు. కేంద్రం ఝులిపించిన లాఠీఛార్జీలు, తూటాలు యువతను భయపెట్టలేదని సీఎం వ్యాఖ్యానించారు. ఓటుహక్కును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించింది రాజీవ్‌గాంధీ అని సీఎం గుర్తుచేశారు. 21 ఏళ్లకే స్థానికసంస్థల పాలకులుగా మారే అవకాశం పీవీ కల్పించారని చెప్పుకొచ్చారు. కొన్ని దేశాల్లో 18, 21 ఏళ్లకే ఎంపీలు, దేశాధ్యక్షులు కావొచ్చని స్పష్టం చేశారు. ఇదే తరహాలో మనదేశంలోనూ ఎంపీ, ఎమ్మెల్యేలుగా యువతకు అవకాశం రావాలని ఆకాంక్షించారు. దేశంలోనూ చట్టసభలకు పోటీ చేసే వయసు తగ్గించాలని తెలిపారు. 21 ఏళ్లకే ఎమ్మెల్యేగా పోటీ చేసేలా అసెంబ్లీలోనూ తీర్మానం చేస్తామని సీఎం వెల్లడించారు. ఆ అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామని స్పష్టం చేశారు. ఆగస్టు మొదటి వారం సమావేశంలోనే అసెంబ్లీలో తీర్మానం చేస్తాన్నారు. రాహుల్ ప్రధాని అయితే చట్టసభలకు పోటీ చేసే వయసు 21 ఏళ్లకు తగ్గుతుందని పేర్కొన్నారు. దేశంలో 30 శాతం ఉన్న యువత చట్టసభలకు వెళ్లాలని సీఎం ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేలా ఈ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు వేలాది మంది విద్యార్థులు ఈ ఉద్యమంలో పాల్గొని తమ ఐక్యతను చాటారని పేర్కొన్నారు. దేశంలో ఏకఛత్రాధిపత్యం పాలనకు, కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా యావత్ విద్యార్థి లోకం ఏకమైందని అన్నారు. నీట్ వంటి కీలక పరీక్షను కూడా పారదర్శకంగా నిర్వహించలేని దుస్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. దేశ సరిహద్దుల్లో చైనా చొరబాట్లను అడ్డుకోవడంలోనూ కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. విద్యార్థుల ఆగ్రహం, ప్రజా ఉద్యమం ముందు కేంద్ర ప్రభుత్వం తలవంచి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీని యావత్ దేశం ముక్తకంఠంతో ఖండించిందన్నారు. కొండగల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వరంగల్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలతో పాటు టీపీసీసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు సంఘీభావ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.

# రాయలసీమను రత్నాలసీమగా మారుస్తా

- వేదవతిని త్వరగా పూర్తి చేసి లిఫ్ట్ చేస్తాం
- జొన్నగిరిని స్వర్ణగిరిగా మారుస్తాం
- రాయలసీమ స్టీల్స్‌తో యువతకు ఉపాధి కల్పిస్తా
- కర్నూలు పర్యటనలో సీఎం చంద్రబాబు హామీ

కర్నూలు, జులై 25 (వార్త వేదిక సూర్య):

కర్నూలు జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, రాయలసీమ ప్రగతి, తీవ్రమవుతున్న ఆర్థిక, నీటి సంక్షోభాలపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు. రాయలసీమను 'రత్నాల సీమ'గా మారుస్తామని సీఎం ఆకాంక్షించారు. వేదవతి ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసి, హంద్రీ'నీవా నుంచి నీటిని లిఫ్ట్ చేస్తామని హామీ ఇచ్చారు. జొన్నగిరి గోల్డ్ మైనింగ్‌తో దానికి 'స్వర్ణగిరి'గా పేరు మార్చామని, 2028 మార్చి నాటికి 'రాయలసీమ స్టీల్స్' అందుబాటులోకి తెస్తామని తెలిపారు. పుట్టపర్తి కేంద్రంగా యుద్ధ విమానాల తయారీ పరిశ్రమను తీసుకొస్తామని, అలాగే రాయలసీమను రూ. లక్ష కోట్లతో 'హార్టికల్చర్ హబ'గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఈ ఏడాది పోలవరం పనులు పూర్తి చేసి, 2027 మార్చి నాటికి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు. ఇరాన్ యుద్ధ పరిణామాల వల్ల గ్యాస్, పెట్రోల్ సరఫరా తగ్గి రాష్ట్ర ఆదాయం పడిపోయిందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం 51 శాతం తగ్గడం వల్ల భూగర్భ జలాలు దారుణంగా పడిపోయాయని చెప్పారు. అందుకే ఈ ఏడాది రైతులు వరి పంట వేయవద్దని, ఆరుతడి పంటలు, పండ్లు, కూరగాయలు సాగు చేయాలని సూచించారు. అలూరు నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడిపై సీఎం ఆరా తీశారు. నీటి సరఫరాలో ఆలూరు 18 శాతం వెనుకబడి ఉందని సభలో ప్రజలు చెప్పగా, సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. అలాగే.. ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని కోరారు. దంపతులు కూడా ఒకే ఇంట్లో ఉంటూ ఫోన్లకే పరిమితం కావడం సరికాదన్నారు. Sష్టంలో ఒక దౌర్భాగ్య పార్టీ ఉందంటూ సీఎం మండిపడ్డారు.

# పొగాకు రైతుల సంక్షేమానికి తక్షణ చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ధర లేకుండా కనీస మద్దతుకు దూరంగా కొనుగోలు చేయడం అత్యంత బాధాకరమన్నారు. వేలం కేంద్రాలకు రైతులు ఎంతో ఆశతో తెచ్చిన పొగాకు బేళ్లలో ఏకంగా 30% నుండి 50% వరకు వ్యాపారులు ఏకపక్షంగా తిరస్కరిస్తున్నారని ఆరోపించారు. వ్యాపారులు అంతా ఒక సిండికేట్‌గా ఏర్పడి ఉద్దేశ పూర్వకంగానే కొనుగోళ్ల ప్రక్రియను మందగంపం చేస్తున్నారని, కొనుగోలు ధరలు తగ్గించినట్లుగా రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి తెలియపరిచారు. పశ్చిమా సియా యుద్ధ వాతావరణం, అంతర్జాతీయ రవాణా సమస్యలు, గోదాముల్లో నిల్వలు పేరుకుపోయా యనే సాకులతో వ్యాపారులు ఎగుమతులు మందగించాయని సాకులు చెబుతూ కొనుగోళ్లకు ముందుకు రావడం లేదని స్పష్టం చేశారు. మరోవైపు పొగాకు క్యూరింగ్ (బార్న్ల నిర్వహణ) కోసం ఉపయోగించే కట్టెలు, బొగ్గు, డీజిల్ మరియు ఎరువుల ధరలు విపరీతంగా పెరగడంతో ఎకరాకు సాగు వ్యయం పెరిగిందని, ప్రత్యామ్నాయ పంటలైన శనగ తదితర పంటలకు సైతం గిట్టుబాటు ధర లభించక అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో రైతులకు కిలోపై అదనంగా రూ. 40 నుండి రూ. 50 వరకు గిట్టుబాటు ధర లభించేలా ప్రతిపాదనలు సిద్ధం చేసి, సోమవారంలోగా ఒక స్పష్టమైన నిర్ణయం ప్రకటిస్తామని ప్రభుత్వం తరపున మంత్రులు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుంటున్న ఈ తక్షణ సమర్థవంతమైన చర్యలతో పొగాకు రైతులకు సముచిత న్యాయం జరుగుతుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు.

# హెచ్‌'1బీ వీసాలపై ట్రంప్ యంత్రాంగం అక్కసు

- మూడేళ్ల పాటలు వీసాలు నిలిపివేసే బిల్లుకు ప్రతిపాదన
- సెనెట్‌లో ప్రవేశపెట్టిన బిల్లు పెట్టిన రిపబ్లికన్ పార్టీ సభ్యుడు టిమ్ షీహీ




న్యూఢిల్లీ, జులై25: హెచ్‌'1బీ వీసాలపై ట్రంప్ యంత్రాంగం విధిస్తోన్న ఆంక్షలతో సతమతమవుతున్న భారతీయులను.. ఇప్పుడు మరో బిల్లు ఆందోళనకు గురిచేస్తోంది. రిపబ్లికన్ పార్టీ సభ్యుడు టిమ్ షీహీ సెనెట్‌లో ప్రవేశపెట్టిన బిల్లులో.. కొత్త హెచ్‌'1 బీ వీసాల జారీని మడు సంవత్సరాల పాటు నిలిపివేయాలని ప్రతిపాదించారు. అలాగే ట్రంప్ యంత్రాంగం విధించిన లక్ష డాలర్ల ఫీజును చట్టబద్ధం చేయాలని పేర్కొన్నారు. అమెరికన్ కార్మికుల హక్కులకు భంగం కలిగించేలా ఉన్న వీసాలను జారీ చేయకూడని కోరారు. 'ఎండ్ హెచ్‌'1బీ వీసా యాక్ట' పేరిట ప్రవేశపెట్టిన బిల్లులో ఈ ప్రతిపాదనలు చేశారు. కొన్ని ప్రత్యేక పోస్టులను నిపుణులైన విదేశీయులతో భర్తీ చేసేందుకు ఈ హెచ్‌'1బీ ప్రోగ్రామ్‌ను తీసుకువచ్చారు. అంతే గానీ అర్హత ఉండి కష్టపడి పనిచేసే అమెరికన్ల స్థానంలో తక్కువ వేతనాలకు లభ్యమయ్యే విదేశీ శ్రామికులతో భర్తీ చేయడానికి కాదు. నేను తీసుకువచ్చిన బిల్లు హెచ్‌'1బీ ప్రోగ్రామ్ అసలు ఉద్దేశాన్ని నెరవేర్చేందుకు ఉపయోగపడుతుంది. అందులోని లొసుగుల్ని ఉపయోగించుకోకుండా నివారిస్తుందని పేర్కొన్నారు. అందుకోసం మడేళ్ల పాటు వీసా జారీని నిలిపివేసి, కఠిన నిబంధనలతో మళ్లీ కొత్తగా ఈ ప్రోగ్రామ్‌ను తీసుకురావాలని కోరారు. కొన్ని నెలల క్రితం రిపబ్లికన్ కాంగ్రెస్ సభ్యుడు ఎలీ క్రేన్ ప్రతినిధుల సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఏటా ఇస్తున్న 85,000 వీసాలను తగ్గించాలని.. లాటరీ విధానం కాకుండా అత్యధిక జీతం ఇచ్చే వారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలని.. హెచ్‌'1బీ వీసాదారులు భార్యాపిల్లలను అమెరికాకు తీసుకురావడంపై నిషేధం విధించాలనే ప్రతిపాదనలు ఈ బిల్లులో ఉన్నాయి. అయితే ఇది ఉభయసభల్లో ఆమోదం పొందిన తరవాతనే బిల్లుగా మారనుంది.

# రియల్ ఎస్టేట్ రంగంపై గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

హైదరాబాద్, జులై 25 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని కొంతమంది ఉద్దేశపూర్వకంగా గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని దీనిలో ఏమాత్రం నిజం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖ మంత్రిగా స్పష్టమైన ఆధారాలు, వివరాలు ఉన్నాయని అందువలన అటువంటి ప్రచారాలను నమ్మాల్సిన అవసరం లేదని అన్నారు. శనివారం నాడు నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల ప్రజా ప్రభుత్వ పాలనలో సుమారు 15 నుంచి 20 శాతం రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరిగిందని , 40 శాతం వరకు ఎ'లాట్ల విక్రయాలు వృద్ధిచెందాయని అన్నారు. గడచిన పదేళ్లతో పోలిస్తే ఈ రెండున్నర ఏళ్లలో రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పెరిగిందని, దీనికి సంబంధించి తమ స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో పెరిగిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్యనే నిదర్శనమన్నారు. రియల్ ఎస్టేట్ పడిపోయిందని కొంతమంది పనిగట్టుకొని ఈ ప్రభుత్వంపై బురద చల్లేందుకు ఈ గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని వాటిని పట్టించుకోవద్దని మంత్రి అన్నారు. 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల చొరవ కారణంగానే హైదరాబాద్ ఒక రోల్ మోడల్‌గా రూపొందిందని, వారి దూరదృష్టి వల్లే ఓఆరఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి సెక్టార్ తదితరాలు 360 డిగ్రీల కోణంలో అభివృద్ధి చెందాయని వివరించారు. అందువల్లే హైదరాబాద్ ఇప్పుడు దేశంలోనే గాక ప్రపంచంలోనే అందరి దృష్టిని ఆకర్షిస్తోందని, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారితో కలసి దావోస్ వెళ్లినపుడు అక్కడ కూడా అధికశాతం పారిశ్రామిక వేత్తలు హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. హైదరాబాద్ నగరం పెట్టుబడులకు గమ్యస్థానం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దూరదృష్టితో ప్రణాళికా బద్ధంగా హైదరాబాద్ నగరాభివృద్ధికి చర్యలు చేపట్టారు. 7వేల కోట్లతో చేపడుతున్న మసీ ప్రాజెక్ట్ సుందరీకరణ పట్టాలెక్కనుందని మంత్రి పొంగులేటి తెలిపారు. 28 కిలోమీటర్ల తొలి విడత అభివృద్ధికి వారం పది రోజుల్లో టెండర్లు పిలవబోతున్నామని చెప్పారు. అదేవిధంగా పాత బస్తీ తదితరాలను కలుపుతూ రెండవ విడతగా 76 కిలోమీటర్ల మేర 24వేల కోట్లరూపాయిల ఖర్చుతో మెట్రో విస్తరణ కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. ఇవేగాక ట్రిబుల్ ఆర్ నుంచి ఓఆరఆర్ కలుపుతూ రేడియల్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయని తెలిపారు.ప్రపంచంలోనే సుందరనగరమైన హైదరాబాద్ ను రియల్ ఎస్టేట్ రంగం పక్షాన కూడా మరింత అభివృద్ధి చెందడానికి రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధులు సహకారం అవసరమని, ప్రజలకు నమ్మకంగా, సకాలంలో ఎ'లాట్లను అందించి వారి అభిమానాన్ని చూరగొనాలని మంత్రి హితవు పలికారు. రాష్ట్రంలో భూముల భద్రత , భరోసా కల్పించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని , వీటిలో కొన్ని చిన్న చిన్నసమస్యలను సాఫ్ట్ వేర్ పరంగా 15'20 రోజుల్లో సరిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కేవలం రియల్ ఎస్టేట్ రంగం కోసమే గాకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు క్యూర్ పరిధిలో తొలివిడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు నిర్ణయించామని, దీని తర్వాత దఫదఫాలు ఇళ్ల మంజూరు ఉంటుందని మంత్రి చెప్పారు. ప్రజలకు ఇళ్ల నిర్మాణానికి 2'3 లక్షల చదరపు అడుగుల స్థల సేకరణకు ప్రయత్నిస్తున్నామని చెబుతూ రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధుల కోరిక మేరకు ఫాస్ట్ ట్రాక్ సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ టవర్స్ కోసం హెల్ప్‌లైన్

## ప్రారంభించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్, జులై 25 (వార్త వేదిక సూర్య):

క్యూర్ పరిధిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్ గృహాల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 040'24603572 హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ కాల్ సెంటర్ సేవలు అందుబాటులో ఉంటాయని మంత్రి తెలిపారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో దరఖాస్తుదారులకు సమాచారం అందించనున్నారు. దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేస్తూ, ఆధార్ కార్డు ఒక్కటే సరిపోతుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. దరఖాస్తు సమయంలో ఇతర పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని తెలిపారు. అయితే, రూ.10 వేల ఎర్నెస్ట్ మనీ డిపాజిట్‌ను యపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఒకవేళ ఫ్లాట్ కేటాయించకపోతే అదే బ్యాంకు ఖాతాకు ఈ మొత్తం తిరిగి జమ చేయనున్నట్లు వెల్లడించారు. క్యూర్ పరిధిలో కనీసం 10 సంవత్సరాలు నివాసం ఉండాలని మంత్రి తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షల లోపు ఉండాలన్నారు. ఒక కుటుంబం నుంచి ఒకే దరఖాస్తు మాత్రమే స్వీకరిస్తారని పేర్కొన్నారు. అలాగే క్యూర్ లేదా ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో ఇప్పటికే సొంత ఇల్లు లేదా స్థలం ఉన్నవారు ఈ పథకానికి అర్హులు కాదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# ఆందోళన విరమణ

(మొదటి పేజీ తరువాయి)

ఎఫ్ఐఆర్ నమోదు చేయకూడదు. ఒకవేళ ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఉంటే వాటిని ఉపసంహరించుకోవాలి. ఈ కేసులు ఢిల్లీ పోలీసుల ద్వారా నమోదైనా లేదా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ నమోదైనా సరే ఆ ఎఫ్ఐఆర్ కాపీలను మేము వారికి అందిస్తాం. నిరసనల సమయంలో ఆందోళనకారులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవడానికి, వారిపై ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోకుండా ఉండటానికి ప్రభుత్వం అంగీకరించింది. భవిష్యత్తులో కూడా ఆందోళనల నిర్వాహకులు, నిరసనకారులపై ఈ కార్యకలాపాలకు సంబంధించి ఎలాంటి కేసులు నమోదు చేయకూడదని మేము అంగీకరించాం. వారు ప్రస్తావించిన రెండో అంశం పరిహారానికి సంబంధించినది. ఈ పరిహారం చెల్లింపుపై ప్రభుత్వం తన వైఖరిని చాలా స్పష్టంగా తెలియజేసింది. నిబంధనలు లోబడి సాధ్యమైనంత పరిహారాన్ని అందిస్తాం అని జేపీ నడ్డా అన్నారు.






## బృందావనం కాలనీలో కలుషిత తాగునీటి సమస్యపై కాంగ్రెస్ అధ్యక్షుడికి స్థానికుల వినతి

రాజేంద్రనగర్, జులై 25 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని గండిపేట మండలం, జీహెచ్ఎంసీ 123వ డివిజన్ పరిధిలోని బృందావనం కాలనీలో డ్రైనేజీ నీరు తాగునీటి పైప్‌లైన్‌లో కలుస్తుండటంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను స్థానికులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.సమాచారం అందుకున్న పూలపల్లి కృష్ణారెడ్డి కాలనీని సందర్శించి స్థానికులతో మాట్లాడి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం జీహెచ్ఎంసీ, మున్సిపల్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించి, కలుషిత నీటి సరఫరాను నిలిపివేసేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు పూలపల్లి కృష్ణారెడ్డి తెలిపారు. సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు అధికారు లతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.

## రూ. 9.80 కోట్ల అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించిన లక్ష్మిగూడా హౌసింగ్ బోర్డు సంక్షేమ సంఘం

రాజేంద్రనగర్, జులై 25 ( వార్త వేదిక సూర్య ) :



లక్ష్మిగూడా హౌసింగ్ బోర్డు అభివృద్ధి మరియు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాలనీలో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రెయినేజ్, సీసీ రోడ్ల నిర్మాణ పనుల పురోగతిని శనివారం సంఘ ప్రతినిధులు పరిశీలించారు. ఎమ్మెల్యే సహకారంతో హెచ్ఎండీఏ ద్వారా రూ.9.80 కోట్ల నిధులతో ఆమోదం పొందిన ఈ అభివృద్ధి పనులు ప్రస్తుతం వేగంగా కొనసాగుతున్నాయని సంఘం తెలిపింది. సంఘం అధ్యక్షుడు అడికే రాజు, ప్రధాన కార్యదర్శి పుల్లూరి హన్మండ్లు, ప్రతినిధులు పోకల వీరేష్, ప్రకాష్ రావు, రాధాకృష్ణ పనుల ప్రదేశాన్ని సందర్శించి డ్రెయినేజ్ లైన్, మన్‌హోల్స్ ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణ నాణ్యతను పరిశీలించారు. కాంట్రాక్టర్ సంతోష్ పనుల పురోగతిని వివరించి, డ్రెయినేజ్ పనులు పూర్తికి చేరుకోగా సీసీ రోడ్ల బేస్ పనులు కూడా తుది దశలో ఉన్నాయని తెలిపారు. సంఘ ప్రతినిధులు రోడ్ల సమతుల్యత, దృఢత్వం, వర్షపు నీరు నిల్వ కాకుండా తీసుకుంటున్న చర్యలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులకు సహకరించిన సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## కాటేదాన్ డివిజన్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ మందకొడిగా..

### ఇంటింటి ధృవీకరణ తప్పనిసరి: ఎస్. వెంకటేష్

రాజేంద్రనగర్, జులై 25 ( వార్త వేదిక సూర్య ) :




రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాటేదాన్ డివిజన్‌లో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ మందకొడిగా సాగుతోందని బీఆర్ఎస్ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ తెలిపారు. నేతాజీ నగర్, వెంకటేశ్వర కాలనీ, శ్రీరామ్‌నగర్ ప్రాంతాల్లో ఎన్నికల అధికారులతో కలిసి ఇంటింటి పర్యటన నిర్వహించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చాలా మంది బీఎల్ఓలు పోలింగ్ బూత్‌లకే పరిమితమవుతున్నారని, ఇంటింటికి ఎన్యుమరేషన్ ఫారాలు చేరడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల నుంచి నేరుగా వివరాలు సేకరించి, పత్రాలు పరిశీలించిన తర్వాతే ఓటర్ల వివరాలు నమోదు చేయాలని, లేకపోతే అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయంలో ఎంఆర్వో, ఎన్నికల అధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీపీఓ యుగేందర్ రెడ్డి, సీఓ విజయేందర్, సీఓ ఉపేందర్, వీఆర్వో సరిత, బీఎల్ఓలు అరుణ రెడ్డి, శ్రీదేవి, సురేష్, రాఫికతో పాటు కొంపల్లి జగదీష్, వెంకట్ రమణ కురువ, రామారావు, అనిల్, ఉప్పెల శ్రీను, రవి, సింహాద్రి, రిషి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## "ఓటు హక్కును కాపాడుకుందాం.. ఓటర్ల జాబితాను సరిచేసుకుందాం."

### బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కొటేష్ గౌడ్

సికింద్రాబాద్, జులై 25(వార్త వేదిక సూర్య)

"ఓటు హక్కును కాపాడుకుందాం.. ఓటర్ల జాబితాను సరిచేసుకుం దామని.."బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కొటేష్ గౌడ్ అన్నారు. శనివారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ పరిధిలోని జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మురారి స్మితా కొటేష్ గౌడ్ మాట్లాడుతూ... ఓటరు జాబితా ఎంత ఖచ్చితంగా ఉంటే ఎన్నికల ప్రక్రియ అంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు.




# గీతన్నల చైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

### ఆగస్టు 2 నుండి 18 వరకు బస్సు యాత్ర

### పోస్టర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాజీ శాసన మండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు

భాగ్ లింగంపల్లి జూలై 25 ( వార్త వేదిక సూర్య )

కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 2 నుండి 18 వరకు నిర్వహించే అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర పోస్టర్ ను శుక్రవారం రోజున సుందరయ్య విజ్ఞాన కెద్రంలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, మాజీ శాసన మండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగ సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు,గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్, గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్, గౌడ ఐక్య సాధన



సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, సమ్మి ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మిగౌడ్ ,వంగ సదానందం గౌడ్, ప్రభులింగం గౌడ్, వి.వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. పెన్షన్ 4 వేలకు ఎక్స్‌గ్రేషియా 10 పది లక్షలకు పెంచుతామని చెప్పిన దానిని అమలు చేయాలన్నారు. 50 సంవత్సరాలు నిండినవారందరికీ పెన్షన్ ఇవ్వాలన్నారు. ప్రమాదాల నివారణకు వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 18 వరకు ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం ప్రతిష్టించాలని అన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై బీఆర్ఎస్ అవగాహన



### - ఎన్యూమరేషన్ ఫారాలు తప్పనిసరిగా పూర్తి చేయాలని ఓటర్లకు విజ్ఞప్తి

రాజేంద్రనగర్, జులై 25 ( వార్త వేదిక సూర్య ) :

భారతదేశ రాజకీయ చరిత్రలో రాజ్యాంగబద్ధంగా చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--ఎస్ఐఆర్) ప్రక్రియకు విశేష ప్రాధాన్యం ఉందని, రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో మణికొండ, నెక్నంపూర్ డివిజన్‌లలో గణనీయమైన మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో బూత్ లెవల్ అధికారుల (బీఎల్‌వోలు) పాత్ర ఎంత కీలకమో, ప్రజల భాగస్వామ్యం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. ప్రస్తుతం తమ వద్ద ఓటరు గుర్తింపు కార్డు (వోటర్ ఐడీ) ఉందనే కారణంతో ఎన్యూమరేషన్ ఫారాలు నింపాల్సిన అవసరం లేదని భావించడం సరికాదని స్పష్టం చేశారు.ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి, తన ఓటును 2002 నాటి కుటుంబ ఓటు లేదా పెద్దల ఓటుతో మ్యాపింగ్ చేయాలని, అప్పుడే ఓటు హక్కు కొనసాగుతుందని తెలిపారు. లేకపోతే ఓటు జాబితా నుంచి పేరు తొలగిపోయే అవకాశం ఉండొచ్చని ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ నేపథ్యంలో శనివారం మణికొండ, నెక్నంపూర్ డివిజన్‌లలో స్థానిక ఓటర్లకు ప్రత్యేక అవగాహన కల్పిస్తూ, ఎన్యూమరేషన్ ప్రక్రియ, ఫారాల నింపడం, మ్యాపింగ్ విధానం వంటి అంశాలను వివరించి సహకారం అందించినట్లు బీఆర్ఎస్ నాయకులు అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, దేవి ప్రియ, మంజు తెలిపారు.

### గగన్‌పహాడ్--కాటేదాన్--రాజేంద్రనగర్ రహదారుల దుస్థితి..

# ప్రజల ప్రాణాలతో చెలగాటం వద్దు!



### - భారతీయ జనతా పార్టీ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు సురెడ్డి వినయ్ రెడ్డి

రాజేంద్రనగర్, జులై 25 ( వార్త వేదిక సూర్య ) :

గగన్‌పహాడ్--కాటేదాన్--రాజేంద్రనగర్ ప్రధాన రహదారుల దుస్థితిపై భారతీయ జనతా పార్టీ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు సురెడ్డి వినయ్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలోని ప్రధాన రహదారులు పూర్తిగా గుంతలమయంగా మారడంతో ప్రతిరోజూ వేలాది మంది వాహనదారులు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

ముఖ్యంగా రహదారి మధ్యలోనే విద్యుత్ స్తంభాలు ఉండటం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించలేదని విమర్శించారు. అలాగే గగన్‌పహాడ్ నుంచి ఆరాంఘర్ వైపు భారీ ట్రాఫిక్ జామ్ నిత్యకృత్యంగా మారి ప్రజలు గంటల తరబడి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దెబ్బతిన్న రహదారులు, గుంతలు, ట్రాఫిక్ సమస్యలు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారాయని అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ తరఫున ప్రధాన డిమాండ్లను వెల్లడించారు. గగన్‌పహాడ్ --కాటేదాన్--రాజేంద్రనగర్ ప్రధాన రహదారులను అత్యవసరంగా పునర్నిర్మించాలని, రహదారి మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ప్రమాదాలకు కారణమవుతున్న గుంతలను తక్షణమే పూడ్చాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, జీహెచ్ఎంసీ, విద్యుత్ శాఖలు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ప్రజల తరఫున భారతీయ జనతా పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తుందని సురెడ్డి వినయ్ రెడ్డి హెచ్చరించారు.



# పద్మశాలిపురంలో ఎస్ఐఆర్ ప్రక్రియ మందగింపు

### బీఎల్‌ఏల సహకారం కూడా అవసరం: అధికారులు

రాజేంద్రనగర్, జులై 25 ( వార్త వేదిక సూర్య ) :

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురం ప్రాంతంలో ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ ఆశించిన వేగంతో సాగడం లేదని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు సుమారు 40 శాతం ప్రక్రియ మాత్రమే పూర్తయిందని వెల్లడించారు.అధికారులు మాట్లాడుతూ, బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఓటర్లను ఫోన్ ద్వారా సంప్రదించి నప్పటికీ చాలామంది కాల్స్ లిఫ్ట్ చేయడం లేదని, అలాగే ఇంటింటికీ వెళ్లిన సమయంలో కూడా పలువురు ఓటర్లు అందుబాటులో లేకపోవడంతో ప్రక్రియ ఆలస్యమవుతోందన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలంటే ఓటర్లతో పాటు రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు) కూడా పూర్తి సహకారం అందించాలని అధికారులు కోరారు. తమ పరిధిలోని ఓటర్లకు అవగాహన కల్పించి, అవసరమైన పత్రాలు



సిద్ధం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.

ఓటర్లు ఫోన్ కాల్స్‌కు తప్పనిసరిగా స్పందించి, బీఎల్‌వోలు ఇంటికి వచ్చినప్పుడు అవసరమైన వివరాలు అందించాలని, బీఎల్‌ఏలు కూడా ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో చురుకుగా భాగస్వాములు కావాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ప్రజలు, బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు సమన్వయంతో పనిచేస్తే ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా విజయవంతంగా పూర్తి చేయవచ్చని అధికారులు తెలిపారు.

## మాణికొండ డివిజన్ అధ్యక్ష నియామకంపై పీసీసీ అధ్యక్షుడికి కాంగ్రెస్ నాయకుల వినతి

రాజేంద్రనగర్, జులై 25 ( వార్త వేదిక సూర్య ) :

మాణికొండ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వ్యక్తికి కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ నెక్కనంపూర్, మాణికొండ ప్రాంత కాంగ్రెస్ నాయకులు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిని కలిసి వినతిపత్రం సమర్పించారు.పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా పనిచేసిన కాంగ్రెస్ కార్యకర్తలను పక్కనపెట్టి ఇటీవల చేరిన వారికి బాధ్యతలు అప్పగించడం వల్ల పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి నెలకొందని నాయకులు తెలిపారు. పార్టీకి



సేవలందించిన సీనియర్ కార్యకర్తలకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై స్పందించిన పీసీసీ అధ్యక్షుడు, పూర్తి వివరాలను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడితో చర్చించి, ఆగస్టు 3తో ముగియనున్న ఎస్ఐఆర్ కార్యక్రమం అనంతరం సంబంధిత నాయకులతో సమావేశమై తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే, ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రతి ప్రాంతంలో విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు సూచించారు.



## తొలి ఏకాదశి వేళ శ్రీ వెంకన్న గుట్టలో భక్తుల సందడి..

### వెంకటేశ్వరస్వామి దర్శనానికి బారులు తీరిన భక్తజనం

రాజేంద్రనగర్, జులై 25 ( వార్త వేదిక సూర్య ) :

హిందువుల పవిత్ర పర్వదినాల్లో ఒకటైన తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకన్న గుట్టలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు తొలి ఏకాదశి విశిష్టతకు అనుగుణంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు, అర్చనలు, నైవేద్యాలు ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణలు, గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. స్వామివారి దర్శనం కోసం ఆలయ ప్రాంగణం నుంచి బయట వరకు భక్తులు బారులు తీరడంతో భక్తిమయ వాతావరణం నెలకొంది. ఆలయ ప్రతినిధులు సంయుక్తంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టి దర్శనం సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు.

తొలి ఏకాదశి రోజున శ్రీ మహావిష్ణువును, శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ద్వారా ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ నేపథ్యంలో పరిసర ప్రాంతాల నుంచే కాకుండా దూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు. రోజంతా భక్తుల రద్దీ కొనసాగడంతో శ్రీ వెంకన్న గుట్ట ఆలయం భక్తి పారవశ్యంతో కళకళలాడింది.

## కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థి పోరాటాల విజయం

### ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నల్లగొండ బ్యూరో, జులై 25 (వార్తా వేదిక సూర్య )

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ విలేకరులతో మాట్లాడుతూ.. గత కొద్ది రోజులుగా నీట్ పరీక్ష ప్రశ్న పత్రం లీకేజీ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా జరుగుతున్న విద్యార్థుల ఉద్యమాలకు దిగివచ్చి ఎట్టకేలకు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్రప్రసాద్ రాజీనామా చేయడం ఇది విద్యార్థుల పోరాట విజయమని అన్నారు. ఈ నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ కి వ్యతిరేకంగా విద్యార్థులకు, విద్యావంతులకు, మేధావులకు, ప్రజలకు, విద్యార్థులకు, సామాజిక కార్యకర్తలకు, ప్రజాతంత్ర వాదులకు ధన్యవాదాలు తెలియజేస్తూ భారతదేశ పోరాటస్ఫూర్తిని నింపిన విద్యార్థి లోకానికి విప్లవ జేజేలు తెలియజేస్తున్నాం అని అన్నారు.

## ఇన్‌కంబెన్సీ బోర్డు ఆవిష్కరణ

నల్లగొండ బ్యూరో, జులై 25 (వార్తా వేదిక సూర్య )

భారత ఆహార సంస్థ (ఎఫ్. సి. ఐ) డివిజనల్ కార్యాలయం, నల్గొండ లో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (క్వాలిటీ కంట్రోల్) పదవిని అలంకరించిన అధికారుల సేవలను చిరస్థాయిగా గుర్తుంచుకునే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఇన్‌కంబెన్సీ బోర్డును శనివారం సంస్థ డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ మరియు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (క్వా. సి) డా. రాఘవేంద్ర సింగ్ సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా , సంస్థ డీ ఎం సువీన్ కుమార్ మాట్లాడుతూ, నల్గొండ కార్యాలయంలో ఏజీఎం (క్వా. సి)ల కోసం ఏర్పాటు చేసిన తొలి ఇన్‌కంబెన్సీ బోర్డు ఏర్పాటును అభినందించారు. ఎంతో మంది నిబద్ధత గల అధికారులు ఈ పదవిని చేపట్టి జిల్లా కు గొప్ప పేరు తీసుకువచ్చారని తెలియచేశారు. నల్గొండ జిల్లా అభివృద్ధి, నాణ్యత నియంత్రణ వ్యవస్థ బలోపేతం, ప్రజా పంపిణీ వ్యవస్థ సమర్థ నిర్వహణలో వారు అందించిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ సీనియర్ అధికారులు ప్రకాశ , సజిత్ కుమార్, కలైసెల్వి తదితరులు ఏజీఎం డా. రాఘవేంద్ర సింగ్ ను అభినందిస్తూ, గతంలో ఈ పదవిని నిర్వహించిన అధికారుల విశిష్ట సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఫరీద్ , సంస్థ ఉద్యోగులు దిలీప్ , సతీష్ రెడ్డి , గోపయ్య , రంజిత్ , కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం.. ప్రజాస్వామ్యం కోసం ఎస్ఐఆర్ కార్యక్రమం

### బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

సికింద్రాబాద్, జూలై 25(వార్త వేదిక సూర్య)



ప్రజల కోసం.. ప్రజాస్వామ్యం కోసం ఎస్ఐఆర్ కార్యక్రమం అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ అన్నారు. శనివారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుజాత, సులోచన, చింతకింది మల్లేష్, సుమతి, శివ, దిండిగల శ్రీకాంత్, కర్ణాకర్ చారి, వినోద్, తౌటం సతీష్, ఒగ్గు శ్రీధర్, గంపేట రాజు పాల్గొన్నారు.

## ఘనంగా మంద మురళి జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, జూలై 25(వార్త వేదిక సూర్య)



బౌద్ధనగర్ డివిజన్ అంబనగర్ లోని ఘనంగా మంద మురళి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సికిం ద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మంద జగన్ మాట్లాడుతూ.. మరి ఇంకా ఎన్నో ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ భగవంతుని ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొండ కిషోర్, చింతకింది మల్లేష్, బొమ్మ నరేందర్ , మార్కండేయ కృష్ణమూర్తి, మహేష్, పాపయ్య, ఆనంద్, కరుణాకర్, సామల శివ, శ్రీధర్, శ్రీనివాస్, మోహన్ స్వామి, విష్ణువర్ధన్, శ్రీకాంత్, నల్ల మధు, దేవసాని రమేష్, ఏనుగుల కృష్ణ పాల్గొన్నారు.



# నాగర్‌కర్నూల్

## నోట్ పుస్తకాలు, పలకలు పంపిణీ

**నాగర్‌కర్నూల్ రూరల్ జులై 25 ( వార్త వేదిక సూర్య ) :**



నాగర్ కర్నూల్ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు డి.అమరేందర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీవాణి ఎయిడెడ్ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పలకలు పంపిణీ అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పలకలు పెన్నులు, పెన్సిళ్లు అందజేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి పరమేశ్వర్ రెడ్డి, కోశాధికారి ప్రేమ్ కుమార్ రెడ్డి, మహిళా సభ్యులు భాగ్యలక్ష్మి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తేమ లేకుంటే మొక్కజొన్న వద్దు

**వనపర్తి జులై 25 ( వార్తా వేదిక సూర్య ) :**



భూమిలో తేమ కొరత ఉంటే కొత్తగా మొక్కజొన్న విత్తరాదని పానగల్ మండలం కేతేపల్లి ఏఈవో షర్మిలా దేవి సూచించారు. రైతు అవగాహన సభలో ఆమె మాట్లాడుతూ.. ఎల్నినో ప్రభావంతో జులై 31 నుంచి ఆగస్టు 15 వరకు వర్షాలు తగ్గే అవకాశం ఉందన్నారు. విత్తనాలు వేసే ముందు 50--75 మి.మీ. వర్షపాతం నమోదై ఉండాలని, వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలని కోరారు.

## కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బందికి వేతనాలు పెంచాలి



**వనపర్తి జులై 25( వార్తా వేదిక సూర్య ) :**

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో (కేజీబీవీ) పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్లకు వేతనాలు పెంచాలని టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం మదనాపురం కేజీబీవీని సందర్శించి మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సిరాజు, నాయకులు పాల్గొన్నారు

## హాకా ఫార్మర్ సర్వీస్ సెంటర్ పారంభం



**వనపర్తి జులై 25( వార్తా వేదిక సూర్య ) :**

మదనాపూర్ మండలంలో శనివారం హాకా ఫార్మర్ సర్వీస్ సెంటర్ను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, యూరియా అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శారద రామకృష్ణ, గ్రామ పెద్ద రాంరెడ్డి, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ పెండింగ్

**కొల్లాపూర్ జులై 25( వార్తా వేదిక సూర్య ) :**



వీపనగండ్ల మండలం పుల్గర్ చర్లలో 246 మంది రైతుల ఫార్మర్ రిజిస్ట్రేషన్ పెండింగ్లో ఉన్నట్లు ఏఈవో అనూష తెలిపారు. రిజిస్ట్రేషన్ ద్వారా ప్రభుత్వ పథకాల అమలు సులభమవుతుందని పేర్కొన్నారు. అర్హులైన రైతులు వెంటనే తమ భూ, పంట వివరాల నమోదు కోసం గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు.

## జేఎన్‌టీయూహెచ్‌లో ఈఏపీసెట్ విద్యార్థులకు అండగా ఏబీవీపీ

**కూకట్ పల్లి, జూలై 25 ( వార్త వేదిక సూర్య) :**

ఈఏపీసెట్ ద్వారా జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్)లో ప్రవేశాలు పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జేఎన్‌టీయూహెచ్ యూనిట్ ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసింది. జేఎన్‌టీయూహెచ్‌లో ప్రవేశాలు పొందిన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని హెల్ప్‌డెస్క్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఏబీవీపీ జేఎన్‌టీయూహెచ్ యూనిట్ విజ్ఞప్తి చేసింది.

## జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ నూతన సీఐగా నిగిడాలా సురేష్ బాధ్యతల స్వీకరణ

### శాలువాతో ఘన సత్కారం చేసిన చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

**కూకట్ పల్లి, జూలై 25 (వార్త వేదిక సూర్య) :**




సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా నిగిడాలా సురేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర నగర్ డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా నూతన సీఐని కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, పూల బొకే అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చర్ల రామకృష్ణ రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, డాకూరి అక్కిరెడ్డి తదితరులు పాల్గొని నూతన సీఐ నిగిడాలా సురేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జగద్గిరిగుట్ట సిఐ సురేష్‌కు శుభాకాంక్షలు

**కూకట్ పల్లి, జూలై 25 (వార్త వేదిక సూర్య):**

జగద్గిరిగుట్ట నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన సురేష్ కు వెంకటేశ్వర్ నగర్ డివిజన్ పాపిరెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు వెల్ఫేర్ సభ్యులు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ప్రదన కార్యదర్శి ఆర్. భగవంతరెడ్డి, కోశాధికారి నరసింహులు ముదిరాజ్, నేతలు ఆర్. తిరుపతిరెడ్డి, పి .శంకర్ రెడ్డి, తాటి కిరణ్, సత్యనారాయణ రెడ్డి, కనకయ్య, హెచ్ రాజు రెడ్డి పాల్గొన్నారు.

# పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**నాగర్ కర్నూల్ జులై 25 (వార్త వేదిక సూర్య ) :**



నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని శనివారం తెలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల తీరును, వైద్యులు, సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా పరిశీలించి రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్య అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.

తనిఖీలో భాగంగా ముందుగా పీహెచ్‌సీలో వైద్యులు, పారామెడికల్ సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించిన కలెక్టర్, విధుల్లో అందరూ సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలో ప్రతిరోజూ నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, ఇతర నిర్ధారణ పరీక్షల వివరాలు, నమూనాల సేకరణ, పరీక్షల నమోదు, ఫలితాల విడుదల ప్రక్రియపై ఆరా తీశారు. పరీక్షల నివేదికలు సకాలంలో రోగులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆసుపత్రిలో ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న మందుల నిల్వలను మరియు రిజిస్టర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సాధారణ రోగాలకు అవసరమైన మందులతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే కుక్క కాటు, పాము కాటు చికిత్సకు సంబంధించిన మందులు తగినంత నిల్వలో ఉన్నాయా లేదా అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అత్యంతవసర పరిస్థితుల్లో అవసరమయ్యే ఔషధాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, మందుల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

పీహెచ్‌సీకి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందించడం వైద్యుల ప్రధాన బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు.

చికిత్సతో పాటు రోగుల పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని, వారి ఆరోగ్య పరిస్థితిని పూర్తిగా పరిశీలించి అవసరమైన వైద్య సేవలను అందించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ సకాలంలో వైద్య పరీక్షలు, చికిత్స, మందులు అందేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు

ఈ సందర్భంగా ఆయుష్ విభాగం వైద్యుడికి ప్రత్యేక సూచనలు చేసిన కలెక్టర్, ప్రజల్లో ఆరోగ్యకర జీవనశైలిపై మరింత అవగాహన కల్పించాలని ఆదేశించారు. రోజువారీ ఆహారపు అలవాట్లు, పోషకాహారం, వ్యాయామం, యోగా, మానసిక ఆరోగ్య పరిరక్షణ, జీవనశైలి సంబంధిత జాగ్రత్తలపై ప్రతి రోగికి అవగాహన కల్పించాలని సూచించారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స చేయడం కంటే ముందుగానే నివారణ చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని ప్రజలకు వివరించాలని చెప్పారు.

ప్రజా ఆరోగ్య విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వొద్దని కలెక్టర్ వైద్య సిబ్బందిని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత పెంచే విధంగా సేవలు అందించాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగిని బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందన వేగంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, రోగులకు అవసరమైన అన్ని సేవలు ఒకేచోట అందేలా సమర్థవంతమైన వ్యవస్థను కొనసాగించాలని సూచించారు.

అలాగే పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న రోగుల్లో ఎవరైనా మెరుగైన వైద్య సేవలు అవసరమైన సందర్భంలో ఏ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారనే వివరాలను కూడా కలెక్టర్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ జర్నల్ ఆసుపత్రికి మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వైద్యులు కలెక్టర్ చెప్పారు.

రిఫరల్ ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, రోగులు అనవసరంగా ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు.

ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి ప్రభుత్వ వైద్య సేవలు అందించేందుకు నాణ్యమైన సేవలు అందించాల్సిన బాధ్యత వైద్యులు, సిబ్బందిపై ఉందని కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగి సంతృప్తిగా తిరిగి వెళ్లేలా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని, ప్రజలకు అందుబాటులో ఉండి అంకితభావంతో విధులు నిర్వర్తించాలని వైద్యులు, సిబ్బందికి ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ వెంట తెలకపల్లి మండల స్థాయి అధికారులు వైద్యులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**నాగర్ కర్నూల్ జులై 25 ( వార్త వేదిక సూర్య ) :**

నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తెలకపల్లి మండలం గౌరారం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రీ ప్రైమరీ తరగతులను, గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రీ ప్రైమరీ తరగతుల విద్యా ప్రమాణాలు, గృహ నిర్మాణాల పురోగతిపై అధికారులు తీసుకుంటున్న చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. మొదటగా గౌరారం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రీ ప్రైమరీ తరగతులను సందర్శించిన కలెక్టర్, చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు. తరగతులకు హాజరవుతున్న విద్యార్థుల సంఖ్య, బోధన విధానం, అందుబాటులో ఉన్న విద్యా సామగ్రి, పిల్లలకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ విద్య పిల్లల భవిష్యత్ విద్యాభ్యాసానికి బలమైన పునాది అని, చిన్నారుల్లో నేర్చుకునే ఆసక్తిని పెంపొందించేలా ఆటల ద్వారా బోధన, నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి చిన్నారి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలని, ప్రీ ప్రైమరీ తరగతులను సమర్థవంతంగా నిర్వహించి ప్రభుత్వ లక్ష్యాలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం గ్రామంలో లబ్ధిదారుల చేందిన నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్, పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణాల్లో ఎలాంటి జాప్యం లేకుండా పనులను వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని, లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సహాయం, ప్రభుత్వ మంజూర్లు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు తెలకపల్లి మండల కేంద్రంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా కొనసాగుతున్న ఓటర్ల డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. డిజిటలైజేషన్ పనుల పురోగతి, నమోదు చేసిన ఓటర్ల వివరాలు, పెండింగ్ దరఖాస్తులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అర్హులైన ఓటరు వివరాలు ఖచ్చితత్వంతో నమోదు కావాలని, డిజిటలైజేషన్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులో లక్ష్యాలను సాధించాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు..

## 3 రోజుల ఢిల్లీ పర్యటన వివరాలు మీడియా ద్వారా కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు తెలియజేసిన ఎల్లేని సుధాకర్ రావు

**కొల్లాపూర్ జులై 25 ( వార్తా వేదిక సూర్య ) :**

ఢిల్లీ పర్యటన సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు నితిన్ గడ్కరీ ని కలిసిన సందర్భంలో వారి స్పందన వారి చొరువ చాలా సంతోషాన్ని సంతృప్తినిచ్చాయని తెలియజేశారు..కొల్లాపూర్ అభివృద్ధికి బీజేపీ మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని త్వరలోనే ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణం త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి తెలియజేశారు అని తెలిపారు..అలాగే వెలటూర్–గుందిమల్లను కలుపుతూ మరొక జాతీయ రహదారి ప్రతిపాదన పెడితే గడ్కరి సానుకూలంగా స్పందించారని తెలిపారు.. కొల్లాపూర్ ప్రజలు అవకాశం ఇవ్వకపోయినా బీజేపీ నరేంద్ర మోదీ ప్రభుత్వం మాత్రం కొల్లాపూర్ కు ఐకానిక్ బ్రిడ్జ్ ద్వారా జాతీయ స్థాయి గుర్తింపునిస్తుందని దానిని కొల్లాపూర్ ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.. కొల్లాపూర్ ప్రజలు ఒక్కసారి అవకాశం ఇస్తే కేంద్ర ప్రభుత్వం ద్వారా రైల్వే లైన్ మరియు పరిశ్రమలు తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు..

## ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సందర్శించిన బిఆర్ఎస్ మాజీ వార్డు మెంబర్ - యాదగిరి

**సికింద్రాబాద్, జూలై 25(వార్త వేదిక సూర్య)**



మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ల పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు శనివారం తార్నాక డివిజన్ పరిధిలోని జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ మాజీ వార్డు మెంబర్ యాదగిరి పలువురు బిఆర్ఎస్ శ్రేణులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ..ఓటరు జాబితా ఎంత ఖచ్చితంగా ఉంటే ఎన్నికల ప్రక్రియ అంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. అందువల్ల ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకుని, అవసరమైన మార్పులు ఉంటే వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఓటరు గుర్తింపు కార్డులో పేరు, చిరునామా, లింగం, ఫోటో లేదా ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వాటిని సవరించుకునే అవకాశం కూడా ఈ ప్రత్యేక సవరణ ద్వారా కల్పించబడుతోంది. ప్రజలు అవసరమైన పత్రాలను సమర్పించి బీఎల్ఓలకు పూర్తి సహకారం అందించాలని ఆయనా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శివ కుమార్, రాజ నర్సన్న, చింతల్ లక్ష్మణ్, రెహ్మాన్ భాయ్, మంజుల, నవ్య, రమాదేవి, శాంతా కుమారి పాల్గొన్నారు.

## పట్నం రుక్కమ్మ పార్థివ దేహానికి మాజీ మంత్రుల నివాళి..

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 25(వార్త వేదిక సూర్య ):**



కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాతృమూర్తి కీ.శే. పట్నం రుక్కమ్మ పరమపదించగా, రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం గొల్లూరు గూడ గ్రామంలో ఆమె పార్థివ దేహానికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాలమూరు మాజీ మంత్రులు డా. సి. లక్ష్మారెడ్డి,శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పట్నం నరేందర్ రెడ్డి ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో సోలార్ మోడల్ గ్రీన్ ఎనర్జీని అభివృద్ధి చేయాలి

### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్.

**నాగర్ కర్నూల్ జులై 25 ( వార్త వేదిక సూర్య ) :**

నాగర్ కర్నూల్ జిల్లాలో మోడల్ గ్రామాల్లో ఇంటికి, వ్యవసాయ పంపుసెట్లకు సౌర విద్యుత్ అందించేలా వ్యవసాయ రైతులకు అవగాహన కల్పించాలి తూడుకుర్తి, కొండారెడ్డిపల్లి గ్రామాల్లో పూర్తి స్థాయి సోలార్ ఎనర్జీని అభివృద్ధిని చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆదేశాలు,

సోలార్ ఇంధన వినియోగాన్ని గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రోత్సహిస్తూ, స్వయం సమృద్ధి కలిగిన గ్రీన్ ఎనర్జీ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఈ నేపథ్యంలో

నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలను మోడల్ సోలార్ గ్రీన్ ఎనర్జీ గ్రామాలుగా అభివృద్ధికి 100% సాధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని తూడుకుర్తి గ్రామం, బల్మూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న పనులపై కలెక్టర్ అధికారులతో ఆరా తీశారు.



శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో సంబంధిత గ్రీన్ ఎనర్జీ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రతి ఇంటికి సౌర విద్యుత్ అందించడంతో పాటు, వ్యవసాయ రంగంలో వినియోగిస్తున్న పంపుసెట్లను కూడా దశలవారీగా సోలార్ విద్యుత్‌తో అనుసంధానం చేసేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచడం ద్వారా రైతులపై విద్యుత్ భారం తగ్గడమే కాకుండా, నిరంతర విద్యుత్ సరఫరాకు కూడా అవకాశం ఏర్పడుతుందని,

ఈ సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో ఇప్పటికే విజయవంతంగా అమలవుతున్న సోలార్ విద్యుత్ నమూనాను కలెక్టర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆ గ్రామంలో ప్రతి ఇంటికి, అలాగే 7.5 హెచ్‌పీ సామర్థ్యం గల వ్యవసాయ పంపుసెట్లకు సౌర విద్యుత్ సరఫరా విజయవంతంగా కొనసాగుతోందని, అక్కడ సాధించిన ఫలితాలను ఆదర్శంగా తీసుకుని, అదే తరహాలో జిల్లాలోని నాగర్ కర్నూల్ మండలం తుడుకుర్తి, బల్మూరు మండలం కొండారెడ్డిపల్లి రెండు గ్రామాల్లో కూడా పూర్తి స్థాయిలో సోలార్ విద్యుత్ వ్యవస్థను అమలుకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న గృహ జ్యోతి విద్యుత్ కనెక్షన్ల సంఖ్య, విద్యుత్ వినియోగం, వ్యవసాయ పంపుసెట్ల మొత్తం సంఖ్య, వాటి హార్స్‌పవర్ సామర్థ్యం, ప్రస్తుతం వినియోగిస్తున్న విద్యుత్ వివరాలకు సోలార్ ఎనర్జీగా మార్చేందుకు రైతులకు ప్రజలకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని సూచించారు.

తూడుకుర్తి గ్రామంలో 2 కే డబ్ల్యూ ఆర్ టి ఎస్ ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు, 907 గృహ జ్యోతి కలెక్షన్లు ఉన్నాయని , సోలార్ ఎనర్జీ ఏర్పాటుకు అణువుగా ఉన్న 639 ఇండ్లను గుర్తించినట్లు, 78 ఇండ్లకు సోలార్ విద్యుత్ కనెక్షన్లు అందించడం జరిగిందని, బల్మూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో 2 కె డబ్ల్యూ ఆర్ టి ఎస్ ప్లాంట్ ఏర్పాటుతోపాటు గ్రామంలో ఉన్న 114 గృహ జ్యోతి కలెక్షన్లు ఉన్నాయని 101 ఇండ్లు సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాట్లు పూర్తి చేశామని అధికారులు కలెక్టర్కు వివరించారు.

అదేవిధంగా తుడుకుర్తిలో 633, విద్యుత్ అవసరాల కోసం 7.5 పంపుసెట్లు వినియోగంలో ఉన్నాయని, 98 వ్యవసాయ మోటార్లకు సోలార్ విద్యుత్ కనెక్షన్లు అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కు అధికారులు వివరించారు. ఈ సమావేశంలో తెలంగాణ యస్.పి.డి.సి.ఎల్ డియర్ మోహన్ రెడ్డి,డిఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 67
ఆదివారం
26, జులై 2026



## జడ్చర్లలో నూతన ఫైర్ స్టేషన్‌కు శ్రీకారం

**మహబూబ్ నగర్ బ్యూరో, జులై 25 (వార్త వేదిక సూర్య ):**
జడ్చర్ల పట్టణ ప్రజలకు అత్యవసర అగ్నిమాపక సేవలను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా అందించేందుకు జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని నేషనల్ దాబా సమీపంలో నిర్మించనున్న నూతన ఫైర్ స్టేషన్ భవనానికి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణలో అగ్నిమాపక శాఖ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. పెరుగుతున్న పట్టణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక సౌకర్యాలతో ఫైర్ స్టేషన్ నిర్మాణం చేపట్టడం వల్ల అగ్నిప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే అవకాశం కలుగుతుందని తెలిపారు.
జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్ణీత గడువులో పూర్తి చేసేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ...

**మహబూబ్ నగర్ బ్యూరో, జులై 25(వార్త వేదిక సూర్య ):**
దేవరకద్ర నియోజకవర్గంలోని కొత్తకోట పట్టణం ఆర్‌కే గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో శనివారం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్ ) పాల్గొని కొత్తకోట, మదనపురం మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు ఎంతో ఆర్థిక భరోసాను కల్పిస్తున్నాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆలయాలకు పోటెత్తిన భక్తులు.. తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు...

**మహబూబ్ నగర్ బ్యూరో, జులై 25 (వార్త వేదిక సూర్య ):**
తొలి ఏకాదశి సందర్భంగా జడ్చర్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు పరిసర ప్రాంతాల వైష్ణవ ఆలయాలకు శనివారం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే ఆలయాలు భక్తజన సందోహంతో కళకళలాడగా, పరిసర ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు కుటుంబ సమేతంగా ఆలయాలకు చేరుకుని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అర్చనలు, దీపారాధనలు నిర్వహించారు. ఉపవాస దీక్షలు ఆచరిస్తూ తమ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని శ్రీమహావిష్ణువును ప్రార్థించారు. ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, సహస్రనామార్చనలు, ప్రసాదాల పంపిణీ నిర్వహించారు. తొలి ఏకాదశి రోజున శ్రీమహావిష్ణువును దర్శించుకుంటే పాపాలు నశించి మోక్షప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం. ఈ నేపథ్యంలో జడ్చర్ల పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం పొందారు.

## కూకట్ పల్లి నూతన సీఐని కలిసిన ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కర్కనాగరాజు

**కూకట్ పల్లి, జులై 25 (వార్త వేదిక సూర్య) :**
కూకట్ పల్లి నూతన సీఐగా ఇటీవల పదవి భాద్యతలు చేపట్టిన డి.స్వామి గౌడ్ ని కూకట్ పల్లి నియోజకవర్గం ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షులు కర్కనాగరాజు మర్యాదపూర్వకంగా వారిని కలిసి శాలువాతో సత్కరించి పూల మొక్కతో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా.బి ఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ఇన్స్పెక్టర్ స్వామి గౌడ్ ఈ సందర్భంగా కోరారు. కర్క నాగరాజు మాట్లాడుతూ కొత్త సి.ఐ అంకితభావంతో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతలను పరిరక్షించడం లో నిబద్ధతో కూకట్ పల్లి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు జక్కుల అశోక్, ఐ సి డి కంటైనర్ యూనియన్ నాయకులు జగన్, కర్క మహేష్, రమేష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**కూకట్ పల్లి, జులై 25 (వార్త వేదిక సూర్య) :**
తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను, మెస్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్) ప్రధాన గేటు వద్ద పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బి.జె.వై.యం తెలంగాణ రాష్ట్ర మానిటరింగ్ కన్వీనర్ చల్ల రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల కోసం ఎదురు చూస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.


# ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల శ్రమదానం

**మహబూబ్ నగర్ బ్యూరో, జులై 25 (వార్త వేదిక సూర్య ):**
డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్చర్ల ఎన్ ఎస్ ఎస్ యూనిట్--3 ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ బొటానికల్ గార్డెన్‌లో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. బి. సదాశివయ్య పర్యవేక్షణలో వాలంటీర్లు ఉద్యానవనంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రతకు తమ వంతు సహకారం అందించారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా గార్డెన్‌లో పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. అలాగే మొక్కలు, చెట్ల చుట్టూ పాదులు తీసి, చెట్లపైకి పాకిన తీగజాతి మొక్కలను తొలగించి ఉద్యానవన సంరక్షణలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా డా. బి. సదాశివయ్య మాట్లాడుతూ, పచ్చదనంతో పాటు పరిసరాల పరిశుభ్రతను కాపాడినప్పుడే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని తెలిపారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడమే ఇలాంటి కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని



పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు తెలంగాణ బొటానికల్ గార్డెన్‌లోని చరక నెట్ హౌస్, వాండా ఆర్కిడేరియం, కాక్టస్ హౌస్‌లను సందర్శించి వివిధ రకాల మొక్కలు, వాటి ప్రత్యేకతలు, సంరక్షణ విధానాల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొనగా, వారి సేవలను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య అభినందించారు.

# సైబర్ నేరాల నివారణపై ప్రత్యేక దృష్టి..



### ప్రతి బుధవారం అవగాహన కార్యక్రమాలు... 1930కు వెంటనే ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదు తిరిగి పొందే అవకాశం -- జిల్లా ఎస్పీ డి. జానకి....

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 25 (వార్త వేదిక సూర్య ):**
రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్, ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లాలో సైబర్ నేరాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డి. జానకి, తెలిపారు. ఈ మేరకు శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో డీఎస్పీలు, సీఐలు, సైబర్ క్రైమ్ అధికారులు, ఐటీ సెల్ సిబ్బంది, సైబర్ వారియర్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు.
సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, సైబర్ నేరగాళ్లు రోజురోజుకూ కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి బుధవారం గ్రామాలు, వార్డులు, కాలనీల్లో సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.
సైబర్ మోసాలకు గురైన వెంటనే స్పందించడం అత్యంత కీలకమని పేర్కొంటూ,గోల్డెన్ అవర్"లోనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ ( ఎన్ సి ఆర్ పి ) పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేస్తే మోసపోయిన నగదును నిలిపివేసి తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.
డిజిటల్ అరెస్ట్, ఫేక్ పోలీస్/సీబీఐ/కోర్టు అధికారులు, కేవైసీ అప్‌డేట్, బ్యాంక్ అకౌంట్ బ్లాక్, ట్రేడింగ్, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, లోన్ యాప్స్, సోషల్ మీడియా హ్యాకింగ్, క్యూఆర్ కోడ్, ఓటీపీ, ఫేక్ లింకులు, గిఫ్ట్, లాటరీ, ఆన్‌లైన్ షాపింగ్ వంటి మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు.
ప్రజలు తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్‌ను నమ్మవద్దని, అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయవద్దని, ఓటీపీలు, పాస్‌వర్డ్లు, బ్యాంక్ వివరాలు, ఏటీఎం, సీవీవీ వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని ఎస్పీ సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు కాల్ చేసి, ఎన్ సి ఆర్ పి పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎన్.బీ. రత్నం, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, గిరికుమార్, పలువురు సీఐలు, ఎస్సైలు, ఐటీ సెల్ సిబ్బంది, డీఫోర్స్ అధికారులు, సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

# వారం రోజుల ప్రత్యేక తనిఖీల్లో భారీగా ఎంవీ యాక్ట్ కేసులు

### ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలి: ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ రెడ్డి...

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 25 (వార్త వేదిక సూర్య ):**
జిల్లా ఎస్పీ డి. జానకి, ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జులై 19 నుంచి 25 వరకు వారం రోజుల పాటు ప్రత్యేక ట్రాఫిక్ తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై మోటారు వాహనాల చట్టం (ఎంవీ యాక్ట్) ప్రకారం కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు.
వారం రోజుల తనిఖీల్లో నమోదైన కేసులు:
సీట్ బెల్ట్ ధరించకపోవడం -- 44 కేసులు -- ?8,800
మైనర్ డ్రైవింగ్ -- 11 కేసులు -- ?5,500
డ్రంక్ అండ్ డ్రైవ్ -- 29 కేసులు -- ?75,000
డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వినియోగం -- 61 కేసులు -- ?61,000
సౌండ్ పొల్యూషన్ / సైలెన్సర్ మార్పు -- 9 కేసులు -- ?11,000
ట్రిపుల్ రైడింగ్ -- 130 కేసులు -- ?1,56,000



హెల్మెట్ ధరించకపోవడం -- 185 కేసులు -- ?31,700
రాంగ్ రూట్ డ్రైవింగ్ -- 50 కేసులు -- ?60,000
అదేవిధంగా ఆరు అవగాహన, కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించి వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించరాదని హెచ్చరించారు. రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరి భద్రత కోసమేనని పేర్కొంటూ ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి సురక్షితంగా ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు.

# హైదరాబాద్‌లో సి ఎస్ అర్ సమ్మిట్‌లో పాలమూరు ఎమ్మెల్యే యెన్నం




### వెనుకబడిన ప్రాంతాలకు సి ఎస్ అర్ విస్తరణ అత్యవసరం -- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి...

**మహబూబ్ నగర్ బ్యూరో, జులై 25(వార్త వేదిక సూర్య ):**
హైదరాబాద్‌లోని గచ్చిబౌలి బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో నిర్వహించిన దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద 3వ జూ= సమ్మిట్ కాన్ఫరెన్స్ ఠ అవార్డ్స్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ అర్ ) కార్యక్రమాల విస్తరణ అత్యవసరమని పేర్కొన్నారు. సి ఎస్ అర్ నిధులు కేవలం ఆర్థిక సహాయానికి పరిమితం కాకుండా సమాజంలో శాశ్వత మార్పులకు దోహదపడేలా వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.
మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో అమలు చేస్తున్న "మహబూబ్‌నగర్ ఫస్ట్" కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. క్యూ ఆర్ కోడ్ ఆధారిత డిజిటల్ పాఠ్యపుస్తకాలు, 2డీ--3డీ యానిమేషన్ పాఠాలు, డిజిటల్ బోర్డులు, "లిటిల్ టీచర్", "విద్యా వాలంటీర్" వంటి వినూత్న కార్యక్రమాల వల్ల విద్యార్థుల అభ్యాస సామర్థ్యం, పదో తరగతి ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగిందన్నారు.
సమ్మిట్‌లో మై విలేజ్ స్కూల్ వీడియో ప్రజెంటేషన్‌ను ప్రదర్శించగా కార్పొరేట్ ప్రతినిధులు, విద్యావేత్తలు విశేషంగా స్పందించినట్లు తెలిపారు. ఇప్పటివరకు రెండు వేల ప్రభుత్వ పాఠశాలలకు డిజిటల్ పాఠ్యపుస్తకాలు అందించి, దాదాపు రెండు లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చినట్లు వెల్లడించారు. ఈ నమూనాను దేశవ్యాప్తంగా విస్తరించేందుకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.
"విద్య ఒక్కటే సమాజానికి శాశ్వత పరిష్కారం" అని పేర్కొన్న ఎమ్మెల్యే, బాలికల విద్య, మహిళల నైపుణ్యాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో జూ= పెట్టుబడులు పెరగాల్సిన అవసరం ఉందన్నారు. పారదర్శకత, బాధ్యతాయుత విధానం, ప్రజల భాగస్వామ్యంతో అమలు చేసినప్పుడే సి ఎస్ ఆర్ కార్యక్రమాలు విజయవంతమవుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో దేశవ్యాప్తంగా కార్పొరేట్ సంస్థలు, పారిశ్రామికవేత్తలు, సామాజిక సేవా సంస్థలు, విద్యావేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని జ్ఞాపికతో సత్కరించగా, అనంతరం వివిధ సంస్థలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి పరిశీలించారు.

## మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం 69వ జయంతి వేడుకలు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

**మహబూబ్ నగర్ జులై 25 ( వార్త వేదిక సూర్య ) :**
జడ్చర్ల కేంద్రంలోని అయోధ్య నగర్ లో మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ స్వగృహంలో ఎర్ర సత్యం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జడ్చర్ల కేంద్రంలోని ఎర్ర సత్యం మెమోరియల్ స్కూల్లో విద్యార్థులకు సంబంధించిన స్టేషనరీ ఐటమ్స్ అందజేశారు.ఈ



సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మాట్లాడుతూ పాలమూరు బడుగు జీవుల ఆశాజ్యోతి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ప్రజా నాయకుడు ఎర్ర సత్యం చేసిన సేవలు మరువలేమని అలాగే ఆయన చూపిన బాటలో నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.పర్వవేది బుజ్జి ,నందు ,శ్రీను కాశన్న ,వెంకటయ్య మన్యం,రమేష్,అనిల్ ప్రవీణ్,జావీద్ యూసఫ్ వాజీద్ అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# మహబూబ్‌నగర్



## ఘనంగా ఏకలవ్య మహారాజ్ జయంతి వేడుకలు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 25 (వార్త వేదిక సూర్య ):**
తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం (టీపీవైస్ ) మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పద్మావతి కాలనీలో శనివారం శ్రీ ఏకలవ్య మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ నగర మేయర్ శ్రీమతి గుమ్మల మమతా శ్రీనివాస్ హాజరై, ఏకలవ్య మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, మైనారిటీ ఫైనాన్స్ కమ్యూనిటీ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, స్థానిక కార్పొరేటర్ మర్రి జ్యోతి, 57వ వార్డ్ కార్పొరేటర్ ప్రవీణ్, 60వ వార్డ్ కార్పొరేటర్ ఉమర్ కొత్వాల్ పాల్గొన్నారు.
కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ సభ్యులు, ఎరుకల సంఘం ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఏకలవ్య మహారాజ్‌కు ఘన నివాళులర్పించారు. ఈ వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు.

## వీబీ -గ్రామ్ జి పథకం ద్వారా పంట కుంటల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

### ఎంపీడీఓ జయరాం నాయక్...

**మహబూబ్ నగర్ బ్యూరో,జులై 25(వార్త వేదిక సూర్య ):**
నవాబుపేట మండల పరిధిలోని 16 మహిళా సంఘాల ప్రతినిధులు, వీఓఏలతో శనివారం ఎంపీడీఓ జయరాం నాయక్ సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా వీబీ -గ్రామ్ జి పథకం కింద రైతుల కోసం పంట కుంటలు (ఫారం పాండ్లు) ఏర్పాటు చేయడంపై చర్చించారు. ప్రతి విలేజ్ ఆర్గనైజేషన్ (వి వో ) నుంచి రెండు చొప్పున ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. అలాగే, ప్రతిపాదనలు ఆమోదం పొందిన వెంటనే పనులను ప్రారంభించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా మహిళా సంఘాలు, వీఓఏలు పూర్తి సహకారం అందించాలని ఎంపీడీఓ కోరారు. ఈ పథకం ద్వారా రైతులకు సాగునీటి వనరులు మెరుగుపడి వ్యవసాయానికి ఉపయోగకరంగా ఉంటాయని ఆయన తెలిపారు.

## శ్రీ రంగానాయక స్వామికి ప్రత్యేక పూజలు...

### ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి... జడ్చర్ల నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించిన జడ్చర్ల ఎమ్మెల్యే...

**మహబూబ్ నగర్ బ్యూరో,జులై 25 (వార్త వేదిక సూర్య):**



తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రంగానాయక స్వామి గుట్టపై వెలసిన శ్రీ రంగానాయక స్వామివారిని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే, జడ్చర్ల నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సిరిసంపదలతో సంతోషంగా జీవించాలని భగవంతుడిని ప్రార్థించారు. తొలి ఏకాదశి సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబంలో ఆనందం, శ్రేయస్సు నెలకొనాలని ఆకాంక్షించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం 69వ జయంతి వేడుకలు

**మహబూబ్ నగర్ బ్యూరో, జులై 25 (వార్త వేదిక సూర్య ):**



పాలమూరు పులిబిడ్డగా, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన కీ.శే. మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం 69వ జయంతి వేడుకలను మహబూబ్‌నగర్‌లోని ఎర్ర సత్యం కాంపౌండ్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పాల్గొని ఎర్ర సత్యం చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల కోసం నిరంతరం పోరాడిన ఎర్ర సత్యం సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, చూపిన మార్గంలోనే ముందుకు సాగుతామని తెలిపారు. ఎర్ర సత్యం అన్న అమర్ రహే అంటూ అభిమానులు, కార్యకర్తలు నినాదాలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఎర్ర సత్యం అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.

## ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నాలో మహబూబ్‌నగర్ యువకుడు సంధ్యపోగు అభిలాష్...

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 25 (వార్త వేదిక సూర్య ):**




మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్. వినోద్ కుమార్ కుమారుడు సంధ్యపోగు అభిలాష్ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన అంశాలపై విద్యార్థులకు సంఘీభావం తెలుపుతూ నిర్వహించిన ఈ ధర్నాలో పాల్గొన్న ఆయన, పార్లమెంటరీ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టులను ఖండించారు. అలాగే, నీట్ పేపర్ లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పారదర్శకమైన పరీక్షా వ్యవస్థను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# బృందావన్ కాల్వలో పేరుకుపోయిన చెత్త

**- ఇబ్బందులు పడుతున్న ప్రజలు.**

**మోత్కూరు జూలై 25 (వార్త వేదిక సూర్య): :** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని 1, 2, 9వ వార్డుల పరిధిలోని నివాస గృహాల అనుకొని ఉన్న బృందావన్ కాల్వలో ప్లాస్టిక్ వ్యర్థాలు,కవర్లు, డ్రైనేజీ మురుగు పేరుకుపోవడంతో దోమల ఉద్ధృతి పెరిగి,విషజ్వరాలు వ్యాపిస్తున్నాయని ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా బృందావన్ కాల్వలో పూడికతీత చేపట్టకపోవడం, డ్రైనేజీ మురుగు పేరుకుపోవడం, వర్షాకాలంలో కూడా వరద నీరు రాకపోవడంతో కాల్వలో చెత్త భారీగా పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో దోమలు అధికంగా వృద్ధి చెంది, సాయంత్రం,రాత్రి వేళలల్లో ఇళ్లలోకి చేరి ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆ కాలనీ వాసులు తెలిపారు. ఈ దోమల కాటుతో పలువురు విషజ్వరాల బారిన పడి ఆస్పత్రులల్లో చికిత్స పొందుతున్నారని, కాల్వ నుంచి వస్తున్న దుర్వాసన తో శ్వాసకోశ సంబంధిత సమస్యలు కూడా తలెత్తుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి బృందావన్ కాల్వలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, కవర్లు, డ్రైనేజీ మురుగును తొలగించాలని, బ్లీచింగ్ చల్లడంతో పాటు దోమల నివారణ మందును పూర్తిస్థాయిలో పిచికారీ చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయా కాలనీ వాసులు కోరుతున్నారు.






## ఎస్సీ, ఎస్టీ 57 ఉపకులాల హక్కుల సాధనకు బీసీవై పార్టీ పోరాటం కొనసాగుతుంది

**- డా. చిలకల శ్రీనివాస్ యాదవ్**



**చౌటుప్పల్ జూలై 25 (వార్తా వేదిక సూర్య) :** హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో శనివారం ఎస్సీ, ఎస్టీ 57 ఉపకులాల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో బీసీవై పార్టీ తెలంగాణ పిఎసి సభ్యులు డా. చిలకల శ్రీనివాస్ యాదవ్, మండల అధ్యక్షులు ఎం.డి. జావేద్, జనరల్ సెక్రటరీ సర్వేలు శ్రీనివాస్, సెక్రటరీ అడేపు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన 79 సంవత్సరాల ప్రజాస్వామ్య పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు తగిన న్యాయం జరగలేదని అన్నారు. మహనీయుల త్యాగాలతో సాధించిన ఓటు హక్కును నేడు కొందరు మద్యం, డబ్బు, ఇతర ప్రలోభాలతో కొనుగోలు చేస్తూ ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. అలాగే లక్షల ఎకరాల భూములను బినామీ పేర్లతో కూడబెట్టి పేద ప్రజలను ఆర్థికంగా బానిసలుగా మార్చే పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం పేరుతో బీసీలకు □10 లక్షల వరకు ఆర్థిక సహాయం, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. తెలంగాణ ఏర్పడే సమయానికి ఉన్న అప్పులు అనేక రెట్లు పెరిగి రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం మోపారని పేర్కొన్నారు. పేదల భూములు కూడా భూస్వాముల చేతుల్లోకి వెళ్లే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా బహుజనులకు న్యాయం చేస్తామని, ఇందిరమ్మ రాజ్యంలో సమానత్వం తీసుకొస్తామని హామీలు ఇచ్చినా, కార్పొరేషన్లకు నిధులు విడుదల చేయకపోవడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం, పన్నుల భారాన్ని పెంచడం వంటి చర్యలతో ప్రజలను నిరాశపరుస్తోందని విమర్శించారు. ఈ పరిస్థితులను గమనించిన బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ నాయకత్వంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇందులో భాగంగా వచ్చే నెల 8వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, యువత, మహిళలు మరియు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనుకునే ప్రతి ఒక్కరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జిలుగా తీగల అశోక్, బైరీ వెంకటేష్, ముఖ్య నాయకులు వద్దేపల్లి రామకృష్ణ, గుయ్య సాయికృష్ణ యాదవ్, అగమయ్య, వివేక్ యాదవ్, తేజో విజయకుమారి, మేకల విజయ్, మేకల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థులకు న్యాయ అవగాహన

**- మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ**

**- ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష హాజరు**



**రామన్నపేట జూలై 25 (వార్తా వేదిక సూర్య) :** రామన్నపేట మండల పరిధిలోని మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక న్యాయ అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష ముఖ్య అతిథిగా హాజరుకాగా, అదనపు ప్రభుత్వ న్యాయవాది (ఏజీపీ) సుక్క శ్రావణ్ కుమార్, ప్యానల్ అడ్వకేట్లు యాదాసు యాదయ్య, ఎన్. రమేష్, గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేష్ పాల్గొన్నారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రాయపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని, సమాజాన్ని సానుకూల దిశగా మార్చగల శక్తి విద్యలోనే ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు చట్టాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యా హక్కు చట్టం, బాలకార్మిక నిషేధ చట్టం, బాల్యవివాహాల నిరోధక చట్టం, పోక్సో (గూజూూ) చట్టం, కార్మిక చట్టాలు, మాదక ద్రవ్యాల నివారణ చట్టాలు వంటి అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని వివరించారు. పాఠశాలలో గానీ, పాఠశాలకు వచ్చేటప్పుడు లేదా వెళ్లేటప్పుడు గానీ ఎలాంటి ఇబ్బందులు, వేధింపులు లేదా అనుమానాస్పద సంఘటనలు ఎదురైతే వెంటనే పాఠశాలలోని చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, సమీప పోలీస్ స్టేషన్ లేదా మండల న్యాయ సేవా అధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థులు భయపడకూడదని, చట్టం తమకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. విద్యార్థులు చెడు అలవాట్లు, దుష్ప్రభావాలకు దూరంగా ఉండి పుస్తక పఠనంపై దృష్టి సారించాలని, మంచి ఆలోచనలతో జీవితంలో సరైన నిర్ణయాలు తీసుకునేలా తమను తాము తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. సమాజం పట్ల బాధ్యతాయుత దృక్పథం కలిగి, హక్కులతో పాటు బాధ్యతలను కూడా సమర్థంగా నిర్వర్తించే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ డి. సరోజ, లీగల్ సర్వీసెస్ సభ్యుడు కురిమేటి యాదయ్య, అధ్యాపక బృందం, విద్యార్థులు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి : ఎండీ ఇమ్రాన్



**భువనగిరి టౌన్ జూలై 25, వార్త వేదిక సూర్య :** భువనగిరి జిల్లా మహాసభల సందర్భంగా ప్రచురించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ ఏఐటీయూసీ దేశంలోని తొలి జాతీయ కార్మిక సంఘంగా 1920 అక్టోబర్ 31న ముంబైలో స్థాపించబడిందని తెలిపారు. స్వాతంత్ర్యోద్యమంలో కార్మిక వర్గాన్ని భాగస్వామ్యం చేయడంలో, కార్మిక హక్కుల పరిరక్షణలో ఏఐటీయూసీ చారిత్రాత్మక పాత్ర పోషించిందన్నారు. దేశంలో 8 గంటల పనిదినం, కనీస వేతనాలు, బోనస్, ఈఎస్ఐ, పీఎఫ్, ప్రసూతి సెలవులు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత వంటి అనేక కార్మిక హక్కుల సాధనలో ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు నిర్వహించి కీలక విజయాలు సాధించిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, కార్మిక చట్టాల నిర్వీర్యం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కాంట్రాక్టు విధాన విస్తరణ వంటి చర్యలను ఎదుర్కోవాలంటే కార్మికుల ఐక్యత మరింత బలపడాల్సిన అవసరం ఉందన్నారు. ఆగస్టు 25న భువనగిరిలో జరిగే జిల్లా మహాసభలో కార్మికుల సమస్యలపై సమగ్రంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని ఇమ్రాన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, పుట్ట రమేష్ జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, ముంతాజ్ బేగం, పిన్నం జగన్, ముదిగొండ బసవయ్య, అల్లంపల్లి కృష్ణ, మాడుగుల స్వామి, కొత్త కృష్ణ, దంతూరి గ్యానేశ్వర్, రచ్చ మోహన్ దాస్, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను ప్రశ్నిస్తే ఎదురుదాడి చేస్తారా..!



**మోత్కూరు, జూలై 25 (వార్త వేదిక సూర్య) :** తుంగతుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిపై తాము బి.ఆర్.ఎస్.పార్టీ పక్షాన ప్రశ్నిస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులు ఎదురుదాడి చేస్తున్నారని, అదే కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సామేల్ పై ఎదురుదాడి చేస్తుంటే ఏం చేస్తున్నారని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి ప్రశ్నించారు. మోత్కూరు మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు,ఎమ్మెల్యే పట్టించుకోకపోవడంతోనే ఆ పార్టీ ప్రతినిధులు తమ కౌన్సిలర్లు వెంట తిరుగుతున్నారని ,ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తుంచుకోవాలని యాకుబ్ రెడ్డి శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో అన్నారు. గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వ హాయంలో విడుదలైన నిధులతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు.

## పరామర్శ చేస్తే విమర్శలా..



**మోత్కూరు, జూలై 25 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి సభ్యులు తెలుగు పార్వతమ్మ యాదయ్య కుమారుడు సందీప్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణిస్తే నా కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంకట్ రెడ్డి ( కోమటిరెడ్డి బ్రదర్స్ ) పై అవాకులు, చెవాకులు పేలుతున్న స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. శనివారం అయన మండల కాంగ్రెస్ దళిత నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే సామేల్ గెలుపు కోసం కోమటిరెడ్డి బ్రదర్స్ ఎంతో కష్టపడ్డారని, ఆ గెలుపులో వారి అభిమానులు ఉన్నారని పేర్కొన్నారు. దళితున్ని అని చెప్పుకుంటున్న సామేల్ గత ప్రభుత్వం విడుదల చేసిన దళిత బంధు లబ్ధిదారులకు కలెక్టర్ కార్యాలయంలో ఫ్రీజింగ్ నుంచి విడుదల చేయించకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. దళితులపై ప్రేమ ఉంటే ఆ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాన్ని పరామర్శిస్తే , తనకు తెలియకుండా నియోజకవర్గంలో ఎందుకు వస్తున్నారని కోమటిరెడ్డి బ్రదర్స్ పై అడ్డగోలుగావిమర్శలు చేయడం ఎమ్మెల్యేకు తగదన్నారు ఈ సమావేశంలో పొడిచేడు సర్పంచ్ జిట్ట సైదులు, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మెంట నగేష్, మండల నాయకులు తీగల వినోద్, నల్ల రామ నర్సయ్య, జిగిట్ట నరేష్ , లింగమ్మ, స్వామి ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## మాంటిస్సోరి స్కూల్‌లో ఘనంగా 'గోరింటాకు' సంబురాలు

**- ఆడిపాడిన విద్యార్థినులు.. ఆకట్టుకున్న మెహెందీ వేడుకలు**

**- ఆషాఢంలో గోరింటాకుతో ఎంతో ఆరోగ్యం**

**- ప్రిన్సిపాల్ ఆనందరావు**



**యాదాద్రి భువనగిరి/ వార్తావేదిక సూర్య:-** ఆషాఢ మాసం విశిష్టతను, గోరింటాకు ప్రాముఖ్యతను తెలియజేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో 'గోరింట పండుగ' (మెహెందీ) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా చేతులకు గోరింటాకు పెట్టుకుని, సంతోషంగా పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన పాఠశాల ప్రిన్సిపాల్ బి. ఆనందరావు మాట్లాడుతూ.. ఆషాఢ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం మన తెలుగువారి సాంప్రదాయమని, దీనికి ఆయుర్వేదంలోనూ గొప్ప ప్రాధాన్యత ఉందన్నారు. వర్షాకాలం మొదలయ్యే ఈ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం వల్ల శరీరానికి చలువ చేసి, మంచి ఆరోగ్యం చేకూరుతుందని విద్యార్థులకు ఆయన వివరించారు. ఈ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ ఈ. భగీరథ్, ప్రిన్సిపాల్ ఆనందరావుతో పాటు అకౌంటెంట్ భార్గవి, ఉపాధ్యాయురాళ్లు సుష్మ, రాజేశ్వరి, నవనీత, ప్రియాంక, శ్యామల, గ్రేసీ తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఆగస్టు 10న జరిగే జైల్ భరో ను జయప్రదం చేయండి

**- మాటూరి బాలరాజు రైతు సంఘం జిల్లా కార్యదర్శి**



**వలిగొండ: జూలై 25 ( వార్తావేదిక సూర్య ):** కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10వ తేదీన జరుగు "జైల్ భరో" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిర్పంగి స్వామి లు పిలుపునిచ్చారు. శనివారం రోజున మండల కేంద్రంలో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందడి సత్తిరెడ్డి ల అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ విధానాలు-పర్యవసనాలు అనే అంశంపై నిర్వహించిన సెమినార్ లో వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా ,కార్మిక,రైతు, కూలీలకు వ్యతిరేకంగా విధానాలను అనుసరిస్తుందన్నారు అందులో భాగంగానే లేబర్ కోడుల అమలు కు ఫైనల్ రూల్స్ ను నోటిపై చేసిందని, విద్యుత్ సవరణ బిల్లు 2025 విత్తన చట్టానికి సవరణలు ప్రతిపాదించారన్నారు రోజువారి పని దినాన్ని ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచేందుకు యాజమాన్యాలకు పూర్తిగా స్వేచ్ఛనిచ్చిందన్నారు, సమ్మె హక్కును కాలురాస్తూ ఆంక్షలు విధించారని కార్మిక సంఘాల గుర్తింపు రిజిస్ట్రేషన్ కష్టతరం చేశారని ఉద్యోగ భద్రతను పాత్ర వేశారని విమర్శించారు భారతదేశంలో ఏటా 18 లక్షల కోట్ల వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్ లకు వస్తుండగా కనీస మద్దతు ధరలు అమలు జరుపకపోవడం వల్ల రైతులకు ఏటా రూపాయలు 4 లక్షల కోట్లు నష్టపోతున్నట్లు ప్రముఖ ఆర్థికవేత్త అశోక్ గులాటి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు కనీస మద్దతు ధరల చట్టాన్ని పార్లమెంట్లో ఆమోదించాలని అనేక సంవత్సరాలు నుంచి కొట్లాడుతున్న కనీసం పట్టించుకునే పరిస్థితి లేదన్నారు వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో ఏర్పడిన మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా పథకం పేరును మారుస్తూ రాష్ట్రాలపై 40% నిధుల భారాన్ని మోపుతుందన్నారు ఇలాంటి కార్మిక, రైతు ,వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త జైల్ భరో కార్యక్రమాన్ని ఆగస్టు 10వ తేదీన నిర్వహించడం జరుగుతుందని , ఆగస్టు 6న వలిగొండలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు . ఈ సెమినార్ లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి,కలుకూరి రామచంద్రర్, ఐద్వా మండల కార్యదర్శి బూడిద మనమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు,సిఐటియు వివిధ రంగాలకు చెందిన నాయకులు హమాలి సంఘం జిల్లా అధ్యక్షుడు జన్ని జంగయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి మొగిలిపాక ఎల్ల స్వామి, మండల నాయకులు చేగురి నగేష్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మల్ల బీరప్ప,పోలెపాక శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కల్కూరి ముత్యాలు, మద్దెల శంకరయ్య,కొండూరు సత్తయ్య, గంగాపురం వెంకటేశం, ఉంద్రాటి పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మానాన్న అనాధాశ్రమంలో అన్న ప్రసాద వితరణ చేసిన పబ్బు దాసు గౌడ్



**వలిగొండ జూలై 25 (వార్తా వేదిక సూర్య ):** తొలి ఏకాదశి సందర్భంగా చౌటుప్పల్ అమ్మానాన్న అనాధ ఆశ్రమంలో పాలడుగు గ్రామానికి చెందిన పబ్బు సోమలక్ష్మిదాసు గౌడ్ దంపతులు శనివారము 500 మంది అనాధలకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను తొలి ఏకాదశి సందర్భంగా అనాధాశ్రమంలో అనాధలకు అన్న ప్రసాద వితరణ చేయడం ఎంతో సంతోషమని ఇది నా పూ-ర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.

## 50 ఏళ్లు నిండిన గీత పని వారలకు పింఛన్లు వెంటనే మంజూరు చేయాలి

**- గీత పని వారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్**



**రామన్నపేట జూలై 25 (వార్త వేదిక సూర్య ):** గీత పనివారలు 20 ఏళ్లు నిండిన దగ్గర నుండి తాళ్ళెక్కుతూ తమ వృత్తిలో భాగంగా 50 ఏళ్ళు వచ్చేసరికి శరీరం ప్రటుత్వం కోల్పోతుందని, నరాలు బలహీనపడి ఇతర పనులు చేసుకోవడానికి కూడా సహకరించవని అందు కోసమే 50 ఏళ్లకే పింఛన్ ఇవ్వాలని డిమాండ్ ను గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో గతంలోనే సాధించుకోవడం జరిగిందని, ఆ జీవో యొక్క విలువను గుర్తించి ప్రభుత్వం 50 ఏళ్లు నిండిన గీత పనివారలకు పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని గీత పని వారల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.. అదేవిధంగా జీవో నెంబర్ 560 ప్రకారం గీత పనివారలకు తాటి చెట్లు ఈత చెట్ల వనం పెంపకానికి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని కోరారు.. ఈ సందర్భంగా గీత పనివారల సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేశారు... ఈ కార్యక్రమంలో గీత పని వారల సంఘం మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, సొసైటీ అధ్యక్షులు ఎర్ర వెంకటేశం, లగ్గోని యాదయ్య, బాలగోని మల్లయ్య, కూనూరు కృష్ణ, బాలగోని నరసింహ, భూపతి నరసింహ, గోపగోని సహదేవ్ బాలగోని శంకర్, కూనూరు నరసింహ, చెరుకు శివరాజ్ గుణగంటి కన్నయ్య, ఆకిటి శంకర్ తదితరులు పాల్గొన్నారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 67 || ఆదివారం జులై 26, 2026 ||




# బస్వాపూర్ ప్రాజెక్టును పరిశీలన



**భువనగిరి రూరల్ జూలై 25, వార్త వేదిక సూర్య**

ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం లో ఇదే బస్వాపూర్ ప్రాజెక్ట్ ను అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల సృజల స్రవంతి కింద 0.8 టీఎంసీ ప్రాజెక్ట్ ను 2014 తర్వాత బీ ఆర్ ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం లో కాళేశ్వరం ప్రాజెక్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ప్రాజెక్ట్ స్టోరేజ్ కెపాసిటీని 11.39 టీఎంసీ ప్రాజెక్ట్ గా కేసీఆర్ ప్రభుత్వం లో జరిగింది ఈ ప్రాజెక్ట్ కింద 23,000.నుండి 1,65,000 ఎకరాలకు ఆయకట్టు పారుతుంది ఈ ప్రాంతంలో ఈ ప్రాజెక్టులో నీ కాళేశ్వరం నీరును పంపుహౌసే ద్వారా మీరు ఎత్తిపోస్తే ఈ ప్రాంతం అంతా సస్యశ్యామలమైతే. ఈ ముఖ్యమంత్రి కక్ష సాధింపు చర్యల వల్ల తెలంగాణ మొత్తం ఎడారిగా మారిపోయి తాగడానికి కనీసం నీరు దొరకదు ఈ ప్రాంతం అంతా భూగర్భ జల్లాలు అంత సన్న కారు చిన్న కారు రైతులకు ఇబ్బంది అవుతుంది రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి లేని పక్షంలో రైతులంతా తిరగబడతారు కావున కక్షసాధింపు చర్యలు మానుకొని రైతులకు నీరు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజూ చైర్మన్ నోముల పరమేశ్వర రెడ్డి,మాజీ అనంతరం సర్పంచ్ చందం మల్లికార్జున,సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,దీ=ా జిల్లా నాయకులు కుతాడి సురేష్, వల్లపు విజయ్,పల్లెపాటి రవికుమార్ (కొండల్), గుమ్ముల గణేష్, యాట గణేష్, నాగారం నరేష్, మచ్చ శివ, తదితరులు ఉన్నారు

## నిరుపేద విద్యార్థికి సైకిల్ అందజేత




**మోత్కూరు, జూలై 25 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని సదర్శాపురం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి మంటిపల్లి శివకుమార్ పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ, తరగతి చదువుకుంటున్నారు. ప్రతి రోజు చదువుకోవడానికి సుమారు 8 కిలోమీటర్లు దూరంలో ఉన్న పాటిమట్లకు వచ్చి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని, స్థానిక రాజమాత ఫౌండేషన్ సభ్యులను శివకుమార్ ఇటీవల అశ్రయించారు. విద్యార్థి పరిస్థితిని గమనించిన ఫౌండేషన్ సభ్యులు దాతల సహకా రంతో నూతన సైకిల్ ను శివకు మార్ కు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తన పరిస్థితిని వివరించగానే అతి తొందరలోనే సైకిల్ అందజేసిన రాజమాత ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమౌత ఫౌండేషన్ అధ్యక్షులు ఉదయ్ కుమార్ రెడ్డి,ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి, సభ్యులు సర్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పోరాటాల ఫలితమే.. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా



**మోత్కూరు, జూలై 25 ( వార్త వేదిక సూర్య):**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని విద్యార్థులు యువత పోరాటాలకు ఫలితమే నేడు కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా ధర్మేంద్ర ప్రధాన్ చేయడం ఇది విద్యార్థుల విజయమని,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుండు వెంకటనర్సు అన్నారు. శనివారం ఆయన మోత్కూరులో గత రెండునెలలుగా నీట్ పరీక్ష బాధ్యులను శిక్షించాలని,కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న ఉద్యమకారులపై కేంద్ర ప్రభుత్వం ఉపయోగించిన లాఠీలకు తూటాలకు భయపడకుండా విద్యార్థి యువత, అణచివేత చర్యలను సైతం ఎదుర్కొని వివిధ వర్గాల ప్రజలు సంస్థల మద్దత్తుతో దేశ విద్యార్థులు యువత ప్రదర్శించిన దృఢ సంకల్పం పోరాట ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. యువత చూపిన పట్టుదల దైర్యం భారత ప్రజాస్వామ్యనికి శుభసూచికమన్నారు. పదే పదే జరుగుతున్న పేపర్ లీకేజీలకు ప్రధానంగా బాధ్యత వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం జిల్లా కార్యదర్శిగా డాక్టర్ డి. కిషన్ ఏకగ్రీవ ఎన్నిక



**రామన్నపేట జులై 25( వార్తా వేదిక సూర్య )**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ డి. కిషన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ ఎన్నికలు ఈరోజు నిర్వహించగా, జిల్లా కార్యదర్శి పదవికి ఆయనను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డాక్టర్ డి. కిషన్ గతంలో కూడా జిల్లా అధ్యక్షుడిగా, జిల్లా కార్యదర్శిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం మూడోసారి జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖాన్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు మాట్లాడుతూ, అధ్యాపకుల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేయడంతో పాటు ప్రభుత్వ ఉన్నత విద్యారంగ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. డాక్టర్ డి. కిషన్ ఎన్నిక సందర్భంగా కళాశాల అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా అభినందించారు

## బదిలీపై వెళ్తున్న నాంచారిపేట గ్రామ కార్యదర్శికి సన్మానం



**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :-**

గత నాలుగు సంవత్సరాలుగా నాంచారిపేట గ్రామ కార్యదర్శిగా ప్రజలకు అంకితభావంతో సేవలందించి, బదిలీపై వేరే గ్రామానికి వెళ్తున్న కోకల శ్రీనివాస్‌కు గ్రామస్తులు, నాయకులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మాజీ వార్డు సభ్యులు, పాల సంఘం చైర్మన్ పైళ్ళ సుదర్శన్ రెడ్డి, 6వ వార్డు సభ్యులు పైళ్ళ మహేష్ రెడ్డి తదితరులు శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచులు పైళ్ళ వినోద సుధాకర్ రెడ్డి, కల్లూరు సత్యనారాయణ గౌడ్, గ్రామ ప్రముఖులు ముసుకు బాల్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. శ్రీనివాస్ గత నాలుగేళ్లుగా గ్రామాభివృద్ధి కోసం చేసిన కృషిని, ప్రజలకు అందించిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. ఆయన భవిష్యత్తులో వృత్తిపరంగా మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నాంచారిపేట గ్రామ ప్రజల తరఫున ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కబ్జా కోరుల నుంచి ఆ కుంటలను కాపాడాలి

### వెంటనే సర్వే చేసి, సరిహద్దులు ఏర్పాటు చేయాలి

### తహసీల్దార్‌కు సర్పంచ్, పాలకవర్గ సభ్యుల వినతి



**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :-**

గిరిబోయినగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని కుంటలను కబ్జాదారుల నుంచి కాపాడి, వాటిని పరిరక్షించాలని గిరిబోయి నగూడెం సర్పంచ్ రంగు సింధూజ రెవెన్యూ అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు పాలకవర్గ సభ్యులతో కలిసి తహసీల్దార్‌కు ఒక వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మరియు నాయకులు మాట్లాడుతూ.. గిరిబోయినగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న మేడికుంటపల్లి కుంట మరియు గిరిబోయినగూడెం కుంటలు చాలా వరకు కబ్జాకు గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకూ కుంటల విస్తీర్ణం తగ్గిపోతోందని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అట్టి కుంటలను సర్వే చేయాలని కోరారు. సర్వే అనంతరం వెంటనే వాటికి పక్కాగా సరిహద్దులు ఏర్పాటు చేసి కబ్జాకోరుల నుంచి గ్రామ సంపదను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరిబోయినగూడెం ఉప సర్పంచ్ పన్నాల సౌజన్య రెడ్డి, వార్డు సభ్యులు గన్న యుగంధర్ రావు, కొత్తపేట విజయ, జక్క కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి లోకం సాధించిన చారిత్రాత్మక విజయం

### ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షులు లోడి మహేష్ గౌడ్



**ఆత్మకూరు (ఎం), జూలై 25 ,(వార్త వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం

నీట్ పరీక్షలో జరిగిన తీవ్ర అవినీతి, ప్రశ్నాపత్రాల లీకేజీలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత చేపట్టిన పోరాటం చారిత్రాత్మక విజయాన్ని సాధించిందని ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షులు లోడి మహేష్ గౌడ్ తెలిపారు. విద్యార్థి లోకం ఐక్యంగా చేపట్టిన ఉద్యమానికి దిగివచ్చిన కేంద్ర విద్య శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థుల ఐక్యతకు, యువశక్తికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడిన దోషులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో విద్యా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి, భవిష్యత్తులో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా పారదర్శకమైన రీతిలో పోటీ పరీక్షలను నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థుల న్యాయమైన పోరాటానికి మొదటినుంచీ అండగా నిలిచిన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీకి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని పోరాడిన ప్రతి విద్యార్థికి, యువకుడికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. విద్యార్థి శక్తే దేశ శక్తి అని ఆయన పునరుద్ఘాటించారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి క్షమాపణ చెప్పాలి

### దైద రవీందర్



**నకిరేకల్: జులై 25 ( వార్తావేదిక సూర్య )**

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం లో శనివారం తెలంగాణ శాసనమండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై అనుచిత వాఖ్యలు చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తక్షణమే కోమటిరెడ్డి బ్రదర్స్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరియు సామెల్ బలహీనతలతో , ఫ్రస్ట్రేషన్ తో కులం కార్డ్ వాడుకొని వారిపై అనుచిత వాఖ్యలు చేయకూడదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జడ్పిటిసి సుంకరబోయిన నరసింహ యాదవ్, ఛత్రపతి

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,గార్లపాటి రవీందర్ రెడ్డి,

నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, చెరుకు యాదగిరి

కట్టంగూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జట్టంగి వెంకట నర్సయ్య కేతేపల్లి మాజీ జడ్పిటిసి,వల్లుపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి

సర్పంచ్, మాద లింగస్వామిసీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కోట పుల్లయ్య కేతేపల్లీ మండలం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,నర్సింగ్ దుర్గయ్య,రంగు వీరయ్య, వెంకన్న గౌడ్, అరూరి వెంకటేశ్వర్లు, కుమ్మరి నాగయ్య, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరులో ఏకాదశి ప్రత్యేక పూజలు



**మోత్కూరు, జూలై 25 (వార్త వేదిక సూర్య) :** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఆషాఢ మాసం తొలి శయన ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి,శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి,పెద్దమ్మ తల్లి ఆలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున ఆయా ఆలయాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు భక్తులకు ఆశీర్వచనం చేసి,తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## వాతావరణం అనుగుణంగా పంటల సాగుచేయాలి




**మోత్కూరు, జూలై 25 ( వార్త వేదిక సూర్య):** వాతావరణం అనుగుణంగా రైతులు పంటల సాగులో వైవిద్వీకరణ పాటించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వద్దేమాన్ కీర్తి కోరారు. శనివారం మండలంలోని దాచారం, కొండగడప గ్రామాలలో రైతులకు వరి వద్దుబిబి పంది ముద్దు అంటూ ప్రత్యామ్మాయ పంటల సాగులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ వర్షపాతం, వర్షా భావ పరిస్థితులు నేపథ్యంలో రైతులు వరి పంట కంటే కంది పంటనే మేలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జి.సోమప్ప, రైతు బంధు సమితి మాజీ మండల అధ్యక్షులు కొండ సోంమల్లు తదితరులు పాల్గొన్నారు.

## వార్డును పరిశుభ్రతలో ముందుంచడమే ప్రధాన లక్ష్యం

### వర్డ్ కౌన్సిలర్ ఎం.డి. లయిక్ అహ్మద్



**భువనగిరి టౌన్ జూలై 25, వార్త వేదిక సూర్య**

భువనగిరి మున్సిపల్ పట్టణం 30వ వార్డు పహాడీనగర్‌ను పరిశుభ్రతలో ముందుంచి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని 30వ వార్డు కౌన్సిలర్ ఎం.డి. లయిక్ అహ్మద్ అన్నారు. వార్డులో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ శనివారం మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ జాఫర్ అలీతో కలిసి వార్డులో విస్తృతంగా పర్యటించి ఇంటింటి చెత్త సేకరణ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వీధుల్లో పారిశుధ్య పరిస్థితులను స్వయంగా తనిఖీ చేసిన కౌన్సిలర్, చెత్త సేకరణ సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. వార్డులో ఎవరూ రోడ్లపై, ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. మున్సిపల్ చెత్త బండి వచ్చిన సమయంలోనే ఇంటి చెత్తను అందజేయాలని, తడి--పొడి చెత్తను వేర్వేరుగా అందిస్తే పారిశుధ్య నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగుతుందని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పరిసరాల్లో చెత్త పేరుకుపోతే దోమలు, ఈగలు పెరిగి విషజ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం పరిసరాల పరిశుభ్రతను తమ బాధ్యతగా భావించి మున్సిపాలిటీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే పహాడీనగర్‌ను పరిశుభ్రతలో ఆదర్శ వార్డుగా నిలబెడతామని, పారిశుధ్యంపై ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. అనంతరం ఇంటింటి చెత్త సేకరణ తీరును పరిశీలించి సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. చెత్త సేకరణ ప్రక్రియ నిరంతరం సక్రమంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి జవాన్, గుడ్డంకి రాములు, మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.









Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**